www.prajapaksham.in
ప్రజాపక్షం
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్తంభాద్రి భద్రాద్రి
శుక్రవారం | 22 | మే | 2026
పేజీలు : 8

## ఖమ్మంలో బంగారం అపహరణ



**-సుమారు రూ. 50 లక్షల విలువైన సొత్తు చోరీ**

ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ : భారీగా బంగారం అపహరణకు గురైన సంఘటన ఖమ్మం నగరంలో బుధవారం రాత్రి కలకలం

మిగతా 2లో..

# అంటుకుంటున్న అగ్ని..!





**-వ్యర్థాల కాల్చివేతతో భారీ నష్టం**
**-దగ్ధమవుతున్న పంటలు, సుబాబుల్ తోటలు**
**-జనావాసాలపైకి దుమ్మూ, ధూళీ, పొగ**
**-మల్లారంలో సుబాబుల్ తోటలు దగ్ధం**

**ప్రజాపక్షం/ ఖమ్మం :** వ్యవసాయ భూముల్లో వ్యర్థాలను ముఖ్యంగా వరి, మొక్కజొన్న పంటల కోతలు జరిగిన తర్వాత వ్యర్థాలను తొలగించే క్రమంలో రైతులు నిప్పుపెడుతున్నారు. నిప్పు పెట్టిన తర్వాత తగు జాగ్రత్తలు తీసుకోకపోవడంతో మంటలు వ్యాపించి పెద్ద మొత్తంలో నష్టం వాటిల్లుతుంది. 45 డిగ్రీలు పైబడి ఉష్ణోగ్రతలు నమోదవుతుండటం దీనికి తోడు వేసవి గాలులు వీస్తుండడంతో మంటలు బాగా వ్యాపిస్తున్నాయి. గురువారం మధిర మండలం మల్లవరం గ్రామంలో ఓ రైతు తన పొలంలో వ్యర్థాలకు నిప్పు పెట్టగా కిలో మీటర్ల మేర వ్యాపించి సమీపంలోని సుబాబుల్ తోటలకు సైతం నిప్పంటుకుని పూర్తిగా కాలిపోయాయి.
ఒక ఖమ్మం జిల్లాలోనే 15 రోజుల వ్యవధిలో వివిధ వ్యర్థాలను

మిగతా 2లో..

## అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు





**-మంత్రి పొంగులేటి**
**-18 ఎకరాల ప్రభుత్వ భూమిని ఇండ్ల పట్టాలు చేసి పేదలకు పంచేందుకు అనుమతివ్వండి : ఎమ్మెల్యే రాగమయి**

**ప్రజాపక్షం/సత్తుపల్లి:** అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. గురవారం సత్తుపల్లిలోని ఎంఆర్ గార్డెన్ నందు నిర్వహించిన రెవెన్యూ, గృహ నిర్మాణం, అటవీ భూముల సమస్యలపై సదస్సులో ఆయన పాల్గొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో సంక్షేమం, అభివృద్ధిని సమానంగా అమలు చేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, కొత్త రేషన్ కార్డులు, సన్న బియ్యం పంపిణీ వంటి పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. రూ.22,500 కోట్లతో 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని, ఇప్పటికే 1.25 లక్షల ఇండ్లు పూర్తయ్యాయని తెలిపారు. జూన్ 2 నుంచి రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ ప్రారంభమవుతుందని వెల్లడించారు. ఇల్లు నిర్మించుకుంటున్న లబ్ధిదారుల ఖాతాల్లో నేరుగా రూ.5 లక్షల ఆర్థిక సహాయం జమ చేస్తున్నామని

మిగతా 2లో..

# మండుతున్న ఎండలు..!

**-జిల్లాలో రెడ్ అలెర్ట్**
**- 46 డిగ్రీలు దాటిన పగటి ఉష్ణోగ్రతలు**
**- తీవ్రమైన వడగాల్పులు**
**- అల్లాడిపోతున్న జనం**
**- అప్రమత్తంగా ఉండండి : ఎంఎల్ఏ కూనంనేని**




**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** జిల్లాలో భానుడి భగభగలు కొనసాగుతున్నాయి. గడిచిన నాలుగు రోజులుగా పగటి ఉష్ణోగ్రతలు క్రమంగా పెరుగుతున్నాయి. జిల్లాలో గురువారం నాడు 46.4 డిగ్రీల పగడి ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. దీంతో ప్రభుత్వం రెడ్ అలెర్ట్ ప్రకటించింది. రాష్ట్ర వాతావరణశాఖ సైతం ఎండ తీవ్రతపై ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేస్తూ అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దంటూ సంక్షిప్త సమాచారాలను మొబైల్ ఫోన్లకు చేరవేస్తోంది. ఎండతీవ్రతతో పాటు తీవ్రమైన వడగాలులు వీస్తుండటంతో ప్రజలు అల్లాడి పోతున్నారు. ముఖ్యమైన పనులపై బయటకు వచ్చే వారు తీవ్ర దాహార్తికి గురవుతున్నారు. చిన్నపిల్లలు, వృద్ధులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఏసిలు సైతం చల్లదనాన్ని ఇచ్చే పరిస్థితి లేదు. ఇక కూలర్ల క్రింద సేదతీరే వారికి చల్లగాలులకు బదులు వేడి గాలులు వీస్తున్నాయి. దీంతో కొద్ది సేపటికే ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. రాత్రి 9 గం.ల వరకు వేడి గాలులు వీస్తుండటంతో ప్రజలు ఉక్కు పోతకు అల్లాడిపోతున్నారు. ఇదిలా ఉండగా గోదావరి తీర ప్రాంతాల్లో పరిస్థితి మరింత ఇబ్బంది కరంగా మారింది.

**రెడ్ అలెర్ట్...**

45 డిగ్రీలకు పై బడి ఎండ తీవ్రత ఉంటే ప్రభుత్వం రెడ్ అలెర్టు ప్రకటిస్తుంది.

మిగతా 2లో..

# అంటుకుంటున్న అగ్ని..!



(మొదటిపేజీ తరువాయి)

కాల్చే క్రమంలో భారీ అగ్నిప్రమాదం చోటు చేసుకుని పామాయిల్ తోటలు, సుబాబుల్ తోటలు, మామిడి తోటలతో పాటు కోతకు సిద్ధంగా ఉన్న మొక్కజొన్న తోటలు దగ్ధమయ్యాయి. చింతకాని మండలం పాతర్లపాడు గ్రామంలో పొలాల మీద నుంచి మంటలు వ్యాపించి వందలాది గొర్రెలు సజీవ దహనం అయ్యాయి. కల్లాల్లోని ధాన్యం, మొక్కజొన్నలు కూడా అగ్నికి ఆహుతయ్యాయి. భద్రాద్రి జిల్లా కరకగూడెం మండలంలో 12 ఎకరాల్లో గల పామాయిల్ తోట దగ్ధం కావడంతో సుమారు రూ.1.50 కోట్ల ఆస్తి నష్టం సంభవించింది. అధికారులు, పోలీసులు వ్యర్థాలను కాల్చవద్దని విస్తృత ప్రచారం చేస్తున్న రైతులు మాత్రం వ్యర్థాలను కాల్చి తాము నష్టపోవడమే కాకుండా ఇతరులను కూడా నష్ట పరుస్తున్నారు.

**భూసారం దెబ్బతింటుందంటున్న శాస్త్రవేత్తలు :**

భూమిపై ఉన్న వ్యవసాయ వ్యర్థాలను కాల్చడం వల్ల భూసారం దెబ్బతింటుందని వ్యవసాయ శాస్త్రవేత్తలు తెలియజేస్తున్నారు. వ్యవసాయ వ్యర్థాలు భూమిలో కలిసిపోవడం వల్ల భూసి సారవంతమవుతుందని ఇది ఎంతో ఉపయోగకరమైన చర్య అని రైతులకు సూచిస్తున్నారు. రైతులు వ్యర్థాలను కాల్చడం వల్ల తమ భూముల సారాన్ని తామే పోగొట్టుకుంటున్నారని శాస్త్రవేత్తలు పలుమార్లు హెచ్చరించిన రైతుల్లో మార్పు రాకపోవడం శోచనీయం. వాతావరణ పరిస్థితులు అననుకూలంగా ఉండి అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్న వేళ వ్యర్థాలను దగ్ధం చేయడం పెను ప్రమాదాలకు దారి తీస్తుంది. దీనిపై పోలీసులు, వ్యవసాయ అధికారులు గ్రామ గ్రామాన సమావేశాలు ఏర్పాటు చేసి రైతులను హెచ్చరిస్తున్నారు.

**జనావాసాలపైకి దుమ్మూ, ధూళీ :**

వ్యవసాయ వ్యర్థాలను కాల్చే క్రమంలో సమీప గ్రామాలు, పట్టణాల్లోని జనావాసాలపైకి దుమ్ము, ధూళి వస్తున్నాయి. చుట్టూ వ్యవసాయ భూములు ఉన్న గ్రామాలకే కాకుండా చుట్టు పక్కల వ్యర్థాల కాల్చివేతతో ఖమ్మం, వైరా వంటి పట్టణాల్లో కూడా గాలిలో దుమ్ము, ధూళి చేరుతున్నాయి. ఇవి తీవ్ర అనారోగ్యానికి దారితీసే అవకాశం ఉంది. రైతులు పై విషయాలను గమనంలోకి తీసుకుని వ్యవసాయ వ్యర్థాల కాల్చివేతను నిలిపివేయాల్సిన అవసరం ఉంది. ఇప్పటికే వ్యవసాయ ఉత్పత్తులను కొనే నాథుడు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న సమయంలో ఈ చర్యలు మరింత ప్రతికూలంగా మారితే ఇబ్బందులు మరింత పెరిగే అవకాశం ఉంది.

# మండుతున్న ఎండలు..!



(మొదటిపేజీ తరువాయి)

జిల్లాలో 46 డిగ్రీలకు పై బడిన ఎండ కాస్తోంది. కొత్తగూడెంలోని చుంచుపల్లి మండలంలో గల సింగరేణి జిఎం ఆఫీస్, పాల్వంచ మండలం యానంబైలు వద్ద మాక్సిమమ్ థర్మామీటర్‌లో 46.4 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. దుమ్ముగూడెం 46.3, మణుగూరి సింగరేణి జిఎం ఆఫీస్ 43.2, ఆళ్లపల్లి, భద్రాచలం, లక్ష్మీదేవిపల్లిలో 46.1, గరిమెల్లపాడు 45.8, అశ్వారావుపేట, జూలురుపాడు 45.6, అశ్వాపురం, ఏడూళ్లబయ్యారం, కోయగూడెంలో 45.5, 24 ఏరియా ఇల్లెందులో 45.4, మందలపల్లిలో 45.3, మణుగూరు 45.2, సత్యనారాయణపురం 45.1,కరగగూడెంలలో 45 డిగ్రీల ఎండ తీవ్ర నమోదు నమోదైంది. ఇదిలా ఉండగా ఆరెంజ్ అలెర్ట్‌లో బూర్గంపాడు, ములకలపల్లి, మద్దుకూరు, పెంట్ల, ఇల్లెందు 44.9 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. భద్రాచలం గోదావరి బ్యాంక్, సుజాతనగర్‌లో 44.8, నాగుపల్లి పాతకొత్తగూడెంలో 44.7, గుండాల, మల్కారం 44.6, నాయుడుపేట, అంకంపాలెంలలో 44.5 డిగ్రీల పగటి ఉష్ణోగ్రతలు మమోదయ్యాయి.

**అప్రమత్తంగా ఉండాలి : ఎంఎల్‌ఏ కూనంనేని**

జిల్లాలో ఎండతీవ్రత అధికంగా ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. వడదెబ్బకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి, ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా వెంటనే వైద్యులను సంప్రదించి చికిత్సలు పొందాలి, అత్యవసర పరిస్థితుల్లో తప్ప బయటకు రాకుండా ఉంటే మంచిది. కూలీలు, కార్మికులు, చిరువ్యాపారులు తగిన జాగ్రత్తలు తీసుకుని ఆరోగ్యాలను కాపాడుకోవాలి.

# విచ్చలవిడిగా మట్టి తవ్వకాలు..!

**- ప్రభుత్వ ఖజానాకు గండి**
**- పట్టించుకోని అధికారులు**




**ప్రజాపక్షం/పాల్వంచ :** మండలంలో విచ్చలవిడిగా మట్టి తోలకాలు, ఇసుక రవాణా సాగుతోంది. పోలీసులు అనుమతులు లేకుండా సాగుతున్న ఇసుక రవాణాపై కట్టడి చేస్తున్నా... అలవాటు పడిన ఓ వ్యక్తి తన పని తాను చేసుకొంటూ పోలీసులకు సవాల్ విసురుతున్నాడు. మట్టి, ఇసుకను అందినకాడికి దోచుకొంటూ ప్రభుత్వ ఆదాయాన్ని యదేశ్చగా దిగమింగుతున్నాడు. ప్రధాన శాఖల అధికారులకు ఆయనిచ్చే బాదుషాలకు అలవాటు పడి చూసీ చూడనట్లుగా ఉంటూ పరోక్ష సహాయ సహకారాలను అందిస్తున్నారనే తీవ్రమైన ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. మండల పరిధి నాగారం గ్రామ సమీపంలో ఓ వ్యక్తి గత వారం రోజుల నుండి జేసిబి లాంటి భారీ వాహనంతో మట్టిని తోడుతూ టిప్పర్లతో ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నాడు. పలుమార్లు సంభధిత అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికి అటువైపు కన్నెత్తి చూడటం లేదని ప్రజలు వాపోతున్నారు. ఫారెస్ట్ భూముల్లో మట్టి తవ్వకాలు చేస్తున్నారనే సమాచారం మేరకు బుదవారం రాత్రి అటవీ అధికారులు సంఘటనా స్థలానికి చేరుకొన్నారు. తమదైన శైలిలో విచారణ జరిపారు. తమ భూముల్లో జరగటం లేదని తిరిగి వచ్చేశారని పుకార్లు షికార్లు చేస్తున్నాయి. బాద్యత గల అధికారులుగా ఉండి తమ పరిధిలో లేదని వెనక్కి వ్చేయటంతో పలు అనుమానాలు వెల్లువెత్తుతున్నాయి. గత వారం, పది రోజుల క్రితం బూర్గంపాడు మండలం నుండి శ్రీనివాసకాలనీకి మట్టి లోడుతో వస్తున్న ఓ టిప్పర్‌ను పట్టుకొన్న అటవీ అధికారులు, తమ కళ్ళముందే జరుగుతున్న మట్టి తవ్వకాలను పట్టించుకోకుండా రావటంతో తీవ్ర విమర్శలు వస్తున్నాయి. ఈ విషయంపై ఎఫ్‌ఆర్‌ఓ సురేష్ వివరణ కోరగా ఫారెస్ట్ భూముల్లో మట్టి తవ్వకాలు చేస్తున్నరనే సమాచారంతో మా సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించగా అది మాకు సంభందించిన భూమి కాదని తెలిసిందని దీనితో తిరిగి వచ్చేశారని చెప్పారు. రాత్రి సమయంలో జరుగుతున్న మట్టి, ఇసుక దందాను కట్టడి చేయటంలో ప్రధాన శాఖలు ఘోరంగా విఫలం చెందుతున్నారని, ఎవరికి వారు తమకు సంభంధం లేదని ఉద్ధేశ్య పూర్వకంగా తప్పించుకొంటారని ఆరోపణలు.

# ఖమ్మంలో బంగారం అపహరణ

(మొదటిపేజీ తరువాయి)

సృష్టించింది. ఈ ఘటనలో సుమారు రూ. 50 లక్షలు విలువ చేసే 250 గ్రాముల బంగారం, ఐదు కేజీల వెండి చోరీకి గురైనట్లు సమాచారం. వివరాల్లోకి వెళితే... నగరంలోని గాంధీచౌక్ ప్రాంతంలో వంకాయల కార్తీక్ అనే వ్యక్తి రియాన్స్ జ్యూయలరీ పేరుతో బంగారం, వెండి వ్యాపారం నిర్వహిస్తున్నాడు. రోజు లాగే బుధవారం రాత్రి 10 గంటల సమయంలో దుకాణాన్ని మూసివేసి అందులో ఉన్న సుమారు 250 గ్రాముల బంగారు ఆభరణాలతో పాటు, సుమారు ఐదు కేజీల వెండి వస్తువులను కూడా ఓ బ్యాగులో సర్దుకుని ఇంటికి బయలుదేరాడు. ఈ క్రమంలో గాంధీచౌక్ సమీపంలోనే ఓ ఇడ్లీ బండి వద్ద టిఫిన్ తీసుకునేందుకు వాహనాన్ని పార్క్ చేసి వెళ్లాడు. టిఫిన్ తీసుకుని వచ్చే సరికి బంగారం, వెండి ఆభరణాలు ఉన్న బ్యాగ్ కనిపించలేదు. వెంటనే కార్తీక్ చుట్టు పక్కల పరిశీలించినప్పటికీ ఎటువంటి ఆచూకీ లభించ లేదు. రోజు వారిగా కార్తీక్ చర్యలను గమనించిన వారే ఈ ఘటనకు పాల్పడి ఉంటారన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. చోరీకి గురైన బంగారం, వెండి విలువ సుమారు రూ. 50లక్షలకు పైగా ఉంటుందని తెలుస్తుంది. దీనికి సంబంధించి త్రీటౌన్ పోలీస్ స్టేషన్‌లో కార్తీక్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు చేసి దర్యాప్తు చేపట్టారు. సిసి ఫుటేజీల ఆధారంగా అనుమానితుల ఫోటోలను గుర్తించి వారి ఆచూకీ కోసం పోలీసులు గాలిస్తున్నారు. భారీగా బంగారం చోరీ కావడంతో గాంధీచౌక్ ప్రాంతంలో అలజడి చోటు చేసుకుంది. వ్యాపారులు వస్తువులు, నగదు తీసుకువెళ్లే క్రమంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. లేని పక్షంలో ఇటువంటి ఘటనలు చోటు చేసుకునే అవకాశం ఉందన్న వాదనలు వినిపిస్తున్నాయి.

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు

(మొదటిపేజీ తరువాయి)

చెప్పారు. ధరణి కారణంగా ఏర్పడిన భూ సమస్యలకు “భూ భారతి” ద్వారా రీసర్వే నిర్వహించి శాశ్వత పరిష్కారం చూపిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. అటవీ రెవెన్యూ సరిహద్దు వివాదాలను జాయింట్ సర్వే ద్వారా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో ఇసుక, మట్టి వంటి అంశాలతో లబ్ధిదారులను ఇబ్బంది పెట్టవద్దని సూచించారు. జిల్లా కలెక్టర్ దివాకర్ టీఎస్ మాట్లాడుతూ ప్రజాదర్బార్‌లో వచ్చిన దరఖాస్తులను అర్హతల ఆధారంగా పరిశీలించి పరిష్కరిస్తామని తెలిపారు. ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ సత్తుపల్లి నియోజకవర్గం ఇందిరమ్మ పథకం అమలులో రాష్ట్రంలో ముందంజలో ఉందన్నారు. సత్తుపల్లి లో ఉన్న 18 ఎకరాల ప్రభుత్వ భూమిని ఇండ్ల పట్టాలుగా చేసి పేదలకు పంచేందుకు ప్రభుత్వం నుంచి అనుమతులు ఇప్పించాలని మంత్రిని కోరారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ రెహానా కమల్ పాషా, వైస్ చైర్మన్ బొంతు సుమలత వేణు, మార్కెట్ కమిటీ చైర్మన్ లు దోమ ఆనంద్, భాగం నీరజా చౌదరి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గాదె చెన్నకేశవరావు, సీనియర్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఏసిపి వసుంధర యాదవ్, సత్తుపల్లి ఎఫ్.డి.ఓ. స్నేహలత, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, కౌన్సిలర్ల, వివిధ గ్రామాల సర్పంచులు, వార్డు మెంబర్లు, రైతులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సభ్యత్వ నమోదుకు ఇంచార్జిల నియామకం

**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** బిఆర్‌ఎస్ పార్టీ సభ్యత్వ నమోదుకు నియోజక వర్గాల వారీగా ఇంచార్జీలను బిఆర్‌ఎస్ అధినేత కెసిఆర్ గురువారం ప్రకటించారు. ఉమ్మడి ఖమ్మంజిల్లాకు సంబంధించి సభ్యత్వ నమోదు ఇంచార్జీలుగా పినపాక దిండిగల రాజేందర్, ఇల్లందు చాడ కిషన్‌రెడ్డి, ఖమ్మం అనుగుల రాకేష్‌రెడ్డి, పాలేరు ఎంఎల్‌సి తాతా మధుసూదన్, మధిర మాజీ ఎంపి నామ నాగేశ్వరరావు, వైరా గుండాల కృష్ణ (ఆర్‌జెసి), కొత్తగూడెంలో ఎంపి వద్దిరాజు రవిచంద్ర, అశ్వారావుపేటలో ఉప్పల వెంకటరమణ, భద్రాచలం లో రావులపల్లి రాంప్రసాద్ లను నియమించారు. ఇంచార్జిలతో పాటు నియోజక వర్గానికి ఒకరు చొప్పున ఐటి నిపుణులతో కలిసి సభ్యత్వ నమోదుకు సంబంధించి డిజిటల్ శిక్షణ ఇవ్వనున్నారు.

## కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలి : కలెక్టర్



**ప్రజాపక్షం/భద్రాచలం :** రైతులు ఎక్కువసేపు నిరీక్షించకుండా కొనుగోళ్ల ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్ అంకిత్ సూచించారు. గురువారం లక్ష్మీదేవిపల్లి మండలంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. మార్కెట్ యార్డులో కొనసాగుతున్న మొక్కజొన్న కొనుగోళ్లు, లోడింగ్, అన్‌లోడింగ్, నిల్వ ప్రక్రియలను పరిశీలించారు. పలు అంశాలను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం మార్కెట్‌లో 2500 మెట్రిక్ టన్నులు నిల్వ ఉందని అధికారులు వివరించారు. సుజాతనగర్, లక్ష్మీదేవిపల్లి, గుండాల మండలాలకు చెందిన మొక్కజొన్నలను ఇక్కడ నిల్వ చేయాలన్నారు. రైతులతు తాగునీరు, నీడ తదితర మౌళిక సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట లక్ష్మీదేవిపల్లి మండల తహశిల్దార్ శిరీష, తదితరులున్నారు.

## ఉపాధి కూలీలను పెంచాలి : కలెక్టర్



**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** ఉపాధి పనులకు హాజరయ్యే కూలీలను పెంచి పని ప్రదేశాల్లో సౌకర్యాలు కల్పించాలని కలెక్టర్ అంకిత్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం లక్ష్మీదేవిపల్లి మండలం హేమచంద్రాపురం గ్రామంలో కొనసాగుతున్న ఉపాధి పనులను ఆయన స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన కార్మికులతో మాట్లాడుతూ వేతనాలు అందే తీరును అడిగి తెలుసుకున్నారు. ఎండతీవ్ర వల్ల తాగునీరు, టెంట్లు, ప్రథమ చికిత్స సదుపాయాలు తప్పని సరిగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. గ్రామంలో 300జాబ్ కార్డులుండగా, 146 మంది మాత్రమే పనులకు హాజరు కావడంతో ఎక్కువమంది హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఓ విద్యాచందన, తహశిల్దార్ శిరీష, ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వినియోగదారులకు ధరలు అందుబాటులో ఉంచాలి

ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ : క్రూడాయిల్ సహజ వాయువు ఉత్పత్తులు, ధరలు వినియోగదారులకు మరింత అందుబాటులో ఉండేవిధంగా అవసరమైన చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.పెట్రోలియం సహజవాయువు శాఖ పార్లమెంటరీ స్థాయి సంఘ సభ్యునిగా ఉన్న ఎంపి వద్దిరాజు రవి చంద్ర గురువారం ఢిల్లీలో ఏర్పాటు చేసిన సమావేశానికి హాజరయ్యారు. సంఘం ఛైర్మన్ తట్కారే సునీల్ దత్తాత్రే అధ్యక్షతన జరిగిన సమావేశంలో పశ్చిమాసియాలో నెలకొన్న సంక్షోభం పై చర్చించారు. ఈ సందర్భంగా ఎంపి వద్దిరాజు మాట్లాడుతూ వినియోగదారులకు నాణ్యతా ప్రమాణాలతో కూడిన సేవలు అందించడమే మన ముందు ఉన్న ప్రధాన కర్తవ్యమన్నారు. పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ వంటి ఉత్పత్తుల కొరత కారణంగా వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఉన్నతాధికారులతో మాట్లాడి తెలుగు రాష్ట్రాల్లో సరఫరా మెరుగుపర్చడం జరిగిందన్నారు. పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ ధరలు తరచూ పెరగడం వల్ల



రవాణా ఛార్జీలు, నిత్యావసరాలు, పండ్లు, కూరగాయల పై ప్రభావం పడుతుందని వద్ది రాజు ఆందోళన వ్యక్తం చేశారు. పెట్రోల్ , డీజిల్ నిల్వలని దిగుమతి, రవాణా, సరఫరా చేసే సందర్భాల్లో వ్యర్థం కాకుండా, ప్రమాదాలు చోటు చేసుకోకుండా, ధరలు పెంచకుండా పటిష్టమైన పర్యవేక్షణ, నియంత్రణ అవసరమని తెలిపారు. దీనికి సంబంధించి పలు సూచనలు, సలహాలు అందించారు.

# ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి

ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ : భారత రత్న, మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతిని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం సంజీవరెడ్డి భవన్‌లో ఘనంగా నిర్వహించారు. గురువారం రాజీవ్ గాంధీ 35వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, సుడా ఛైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు, మాజీ ఎంఎల్ఏ కొండబాల కోటేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు తుమ్మల యుగంధర్ తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ ప్రధాన మంత్రిగా దేశానికి అందించిన సేవలను కొనియాడారు. ఆర్థిక, సాంకేతిక సంస్కరణల పితామహుడు రాజీవ్ గాంధీ అన్నారు. అత్యంత పిన్న వయస్సులోనే ప్రధానిగా బాధ్యతలు చేపట్టి దేశాభివృద్ధికి కృషి చేశారన్నారు. యువతకు 18 సంవత్సరాలకు ఓటు హక్కు కల్పించి రాజకీయ అవకాశాలు కల్పించిన ప్రజాస్వామిక వాది అన్నారు. అనంతరం మయూరి సెంటర్‌లోని రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ ఛర్మన్



ఖాదర్‌బాబా, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, ఆర్టిఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న, సయ్యద్ గౌస్, బొడ్డు బొందయ్య, పుచ్చకాయల వీరభద్రం, ముజాహిద్ హుస్సేన్, మొక్కా శేఖర్ గౌడ్, కిలారు అనిల్‌కుమార్, శ్రీనివాస్ యాదవ్, మాజీ కార్పొరేటర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఐకెపి వివోఏల నిరవధిక సమ్మెతో స్తంభించిన లావాదేవీలు



ప్రజాపక్షం/కల్లూరు: కల్లూరు మండల ఐకెపి వివో ఏలు నిరవధిక సమ్మెతో మండలంలో కార్యకలాపాలు నిలిచిపోవడంతో మహిళలు ఇబ్బందులు పడుతున్నారు. స్వయం సహాయక సంఘాల వారికి బ్యాంకు రుణాలు, గ్రామ సమాఖ్య, చిన్న సంఘాల సమావేశాలు, రుణాలు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఎన్ఆర్ఎల్ఎం రుణాలు, పాఠశాలలకు ఏకరూపు దుస్తులు, అంగన్‌వాడి యూనిఫామ్, గ్రామ సమైక్య రుణాలు, మండల సమైక్య నుంచి గ్రామ సమైక్యలకు రుణాలు, ధాన్యం కొనుగోలు కేంద్రాలు సేవలు, గ్రామపంచాయతీ స్థాయి సేవలు, స్త్రీ నిధి రుణాలు, స్వయం సహాయక సంఘాల అకౌంటింగ్ 15 రకాల అంతర్జాల యాప్ లు కార్యకలాపాలు రుణ సేవలు జీవనోపాదులు మహిళకు

**ఇబ్బందులు పడుతున్న మహిళలు**

అందిస్తున్న సంక్షేమ పథకాలు సుమారుగా 100 కేంద్ర, రాష్ట్ర సంక్షేమ పథకాలు వివో ఏ ల నిరవధిక సమ్మెతో పూర్తి స్థాయిలో నిలిచిపోవడంతో మహిళా సంఘాలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. వివోఏలకు ఉద్యోగ భద్రత, వేతనం రూ. 20,000 ఇవ్వాలని, హెచ్ఆర్ పాలసీ అమలు పరచాలని,అర్హులైన వారికి సీసీ పదోన్నతి కల్పించాలని కోరుతూ ఈనెల 18వ తేదీ నుంచి నిరవధిక సమ్మె చేస్తున్నందున పూర్తి స్థాయిలో గ్రామ, మండల స్థాయిలో కార్యకలాపాలు పూర్తిగా నిలిచిపోయాయి. ప్రభుత్వం స్పందించి తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గ్రామస్థాయి నుంచి మండల స్థాయి వరకు అన్ని పనులు నిలిచిపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. గత 20 సంవత్సరాలుగా అతి తక్కువ వేతనంతో వెట్టిచాకిరికి గురవుతూ ఉన్నామని అధికారులు ప్రభుత్వం ఆలోచించి తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతున్నారు. లేనిచో దశల వారి ఆందోళనలు తో ఇంకా ఉదృతం చేస్తామని వివోఏలు హెచ్చరికలు చేస్తున్నారు. అలాగే సత్తుపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్‌కు వినతిపత్రం సమర్పించారు.

# వైరాలో ఘనంగా రాజీవ్‌గాంధీ వర్ధంతి





ప్రజాపక్షం/వైరా: స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ వర్ధంతి సందర్భంగా వైరాలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నూతి సత్యనారాయణగౌడ్ వైరా రింగు రోడ్డు వద్ద రాజీవ్‌గాంధి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం నాల్గో వార్డు కౌన్సిలర్ వేముల శ్రావణి, రత్నాకర్ ఆధ్వర్యంలో జరిగిన చీరల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న నూతి సత్యనారాయణ, కౌన్సిలర్లు వేముల శ్రావణి, ముళ్లపాటి విజయ, మోర్ శ్రీకాంత్, వ్యవసాయ మార్కెట్ ఛైర్మన్ బొళ్ళ గంగారావుతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నూతి సత్యనారాయన గౌడ్ మాట్లాడుతూ రాజీవ్‌గాంధి దేశ ప్రజలకు ఎప్పుడు గుర్తుంటారని అన్నారు. దేశ భవిష్యత్తు కోసం ఎన్నో ఆలోచించి ముందుకు నడిపిన అలాంటి నాయకుడు ఆశయ సాధన కోసం పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఏదునూరి సీతారాములు, జిల్లా కాంగ్రెస్ హెల్త్ అండ్ మెడికల్ అధ్యక్షులు డాక్టర్ కాపా మురళీకృష్ణ, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు శీలం చంద్రశేఖర్‌రెడ్డి, బాలాజి నాయక్, ముళ్ళపాటి సీతారాములు, రంగాజనార్ధన్, వేముల రత్నాకర్, పుండ్రు శ్యామ్‌బాబు, పొదిలి హరినాథ్, వీరంశెట్టి సీతారాములు, పాలేటి నర్సింహారావు, కొల్లి రమేష్, వేల్పుల మురళి, దరిశెట్టి నర్సింహారావు, మీరా తదితరులు పాల్గొన్నారు.

# వేసవి దుక్కులతో అనేక లాభాలు



ప్రజాపక్షం/కల్లూరు: వేసవిలో పొలాలను అనేక లాభాలు కలుగుతాయని వేసవి దుక్కుల వల్ల ప్రయోజనాలు పరిమితులను రైతులు తెలుసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారిని రూప రైతులను కోరారు. నేల భౌతిక మరియు రసాయన మార్పులు నేల గుల్లబారి గాలి ప్రసరణ నీటి ఇంకుడు శక్తి పెరుగుతుంది. సూక్ష్మ జీవుల అభివృద్ధి సేంద్రీయ కదలిక హానికర క్రిములు కీటకాలు నాశనమై మంచి జీవుల లభ్యత పెరుగుతుంది. నేలలో సేంద్రీయ పదార్థాలు కుళ్ళడం వేగవంతమవుతుంది. చీడ పీడలు కలుపు నివారణ పురుగులు, గుడ్లు, కృపాలు, ఎండకు ఎండి చనిపోతాయి ఫంగస్ కలుపు విత్తనాలు నాశనమవుతాయి. నీటి నిలుపు సామర్థ్యం వర్షపు నీటి ఆదా సాధ్యమవుతుంది. భూమిలోకి బాగా ఇంకి ఆదాయం అవుతోంది ఆర్థిక లాభాలు రసాయన ఎరువులు పురుగుమందుల వినియోగం ఖర్చు తగ్గుతుంది. మే జూన్ నెలలో 6,8 అంగుళాల లోతులో దుక్కులు దున్నాలని వ్యవసాయ శాఖ అధికారిని రూప రైతులకు వేసవి దుక్కులపై అవగాహన సదస్సులు పలు సలహాలు సూచనలను చేస్తున్నారు.

# చెరువు పూడిక పనులకు శ్రీకారం



ప్రజాపక్షం/సత్తుపల్లి: పట్టణంలోని శ్రీ సర్వరాయ షుగర్స్ లిమిటెడ్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని కాకర్లపల్లిలో గత రెండు సంవత్సరాలుగా కొనసాగుతున్న చెరువు పూడిక కార్యక్రమం మూడవ సంవత్సరానికి చేరుకుంది. ఈ సందర్భంగా గురువారం సంస్థ ప్రతినిధులు, గ్రామ పెద్దలు, రైతుల సమక్షంలో కొబ్బరికాయ కొట్టి పనులను ఘనంగా ప్రారంభించారు. గ్రామంలోని చెరువు పూడిక తొలగించడం ద్వారా భూగర్భ జలాల మట్టం పెరగడంతో పాటు రైతులకు సాగునీటి సౌకర్యం మెరుగు పడుతుందని నిర్వాహకులు తెలిపారు. గత రెండు సంవత్సరాలుగా చేపట్టిన పనుల వల్ల గ్రామ ప్రజలకు మంచి ప్రయోజనం చేకూరిందని గ్రామస్తులు పేర్కొన్నారు.

# జిలుగుమాడులో రాజీవ్‌గాంధీ వర్ధంతి



ప్రజాపక్షం/ మధిర: మధిర మున్సిపాలిటీ పరిధిలోని జిలుగుమాడు గ్రామంలో రాజీవ్‌గాంధీ సెంటర్ నందు భారతరత్న, మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్‌గాంధీ 35వ వర్ధంతిని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి 8వ వార్డు కౌన్సిలర్ యన్నం కోటేశ్వరరావు, 1వ వార్డు కౌన్సిలర్ దోర్నాల శిరీష, వెంకటరవి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మిర్యాల రమణగుప్త పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆధునిక భారత నిర్మాణానికి దూరదృష్టితో కృషి చేసిన మహానేత రాజీవ్‌గాంధీ అని, భారతదేశ అభివృద్ధి కోసం ఆయన చేసిన సేవలు చిరస్మణీయమని, అలాంటి మహానేత సేవలను స్మరించుకుంటూ నేటి నాయకులు ఆయనను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు దోర్నాల నాగమురళీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు తిరువీధుల రమేష్, జాన్ బాబు, గద్దం కృష్ణ, కుటుంబరావు, దోర్నాల శ్రీను, మార్కుకోట శ్రీను, గోవర్ధన్, దోర్నాల సాయికుమార్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ



ప్రజాపక్షం/మధిర మున్సిపాలిటీ : మధిర పట్టణంలోని రేణుకాచౌదరి క్యాంప్ కార్యాలయంలో గురువారం జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు జవ్వాజి ఆనందరావు లబ్దిదారునికి సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కును పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ కేంద్ర మంత్రి, రాజ్య సభ సభ్యురాలు రేణుకాచౌదరి సహకారంతో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సిఫార్సుతో మంజూరైన సుమారు రూ.60వేలు విలువ చేసే సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కును మహాదేవపురం గ్రామానికి చెందిన లబ్ధిదారుని కలక జ్యోతికి పంపిణీ చేయటం జరిగిందని తెలిపారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఆర్థిక సాయం చేసిన సిఎం రేవంత్‌రెడ్డికి, రాజ్యసభ సభ్యురాలు రేణుకాచౌదరికి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసి కార్యదర్శి కర్లపూడి అప్పారావు, మండల నాయకులు ఆవుల గురుబ్రహ్మం, జల్లేపల్లి ప్రసాద్, బాధ సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్‌గాంధీ సేవలు చిరస్మరణీయం



ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ : దేశ ఆధునీకరణ, యువతకు సాంకేతిక రంగంలో అవకాశాలు కల్పించడంలో మాజీ ప్రధాన మంత్రి రాజీవ్‌గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయం అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తోట వీరభద్రం అన్నారు. గురువారం ఖమ్మంరూరల్ మండలం పోలేపల్లిపంచాయతీలో ఆయన 35వ వర్ధంతి వేడుకలను మండల పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తొలుత అక్కడ ఏర్పాటు చేసిన చిత్రపటానికి ప్రజాప్రతినిధులు, నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు బత్తిని మహేష్, కళ్లెం జాన్‌రెడ్డి, మద్దులపల్లి మార్కెట్ డైరెక్టర్లు ముత్యం చిన్న కృష్ణారావు, తేజావత్ పంతుల్‌నాయక్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కళ్లెం వెంకటరెడ్డి, జిల్లా నాయకులు మద్ది మల్లారెడ్డి, బండి జగదీష్, మండల నాయకులు దండ్యాల బాబు, మద్ది వీరారెడ్డి, కేతినేని వేణు, ప్రతాపనేని రఘు, బత్తిని యాలాద్రి, గునిగంటి సురేష్, రమేష్, మండల ఎస్‌సీ సెల్ అధ్యక్షుడు ఆరెంపుల రామయ్య, పాలేరునియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కిరణ్‌నాయక్, టీం పొంగులేటి పిఎస్ఆర్ సోషల్‌మీడియా వారియర్ బద్రి సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజీవ్‌గాంధీ వర్ధంతి



**ప్రజాపక్షం/ఏన్కూరు:** భారతదేశ మాజీ ప్రధాని, భారతరత్న రాజీవ్‌గాంధీ 30వ వేడుకలు కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ప్రధాన సెంటర్‌లో గల రాజీవ్‌గాంధీ విగ్రహానికి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ గుగులోత్ లచ్చిరాం నాయక్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సాంకేతిక విప్లవానికి నాంది అని ఆయన కొనియాడారు. రాజీవ్‌గాంధీ చేసిన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్క కార్యకర్త పని చేయాలని కోరారు. 18 ఏళ్లకే యువతకు ఓటు హక్కు కల్పించారని అన్నారు. ఆయన ఆశయాలు ఎల్లప్పుడు యువతకు స్ఫూర్తిదాయకమని తెలిపారు. ఈకార్యక్రమంలో ఏ బ్లాక్ అధ్యక్షులు వేముల కృష్ణ ప్రసాద్, మాజీ ఎంపీటీసీ మేడ ధర్మారావు, కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు నిమ్మల నాగేశ్వరరావు, ఒక్కంతుల సాగర్, కూరాకుల కోటేశ్వరరావు, శేషయ్య, సీతారాములు, తదితరులు పాల్గొన్నారు.

## రైతులు లైసెన్స్ కలిగిన దుకాణాల వద్ద విత్తనాలు కొనుగోలు చేయాలి



**ప్రజాపక్షం/ఏన్కూరు:** మండలంలోని రైతులు లైసెన్స్ కలిగిన దుకాణాల వద్ద విత్తనాలు కొనుగోలు చేయాలని వైరా కరుణ శ్రీ కోరారు. మండల పరిధిలోని రేపల్లెవాడ, మేడేపల్లి గ్రామాల్లో గురువారం ఆమె పర్యటించారు. నకిలీ గ్లైసిల్, బీటీ పత్తి విత్తనాలు వాడొద్దని రైతులకు సూచనలు చేశారు. నకిలీ విత్తనాలతో పంటలతో పాటు ఆరోగ్యానికి కూడా ముప్పు ఉంటుందన్నారు. గ్రామాల్లో ఇలాంటి నకిలీ విత్తనాల విక్రయాలను అరికట్టడంలో సర్పంచులు ప్రధాన బాధ్యత వహించాలని ఆమె కోరారు. గ్రామాల్లోకి వచ్చి నకిలీ విత్తనాలు అమ్మే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాంటి సమాచారం తెలిసిన వెంటనే మండల వ్యవసాయ అధికారులకు తెలియజేయాలని కోరారు. పంట అవశేషాలు కాల్చవద్దని, ఫార్మర్ రిజిస్ట్రేషన్ త్వరగా పూర్తి చేసుకోవాలని రైతులకు సూచించారు. ఈకార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నరసింహారావు, ఏఈఓలు లహరి, కరుణాకర్, అశోక్, రైతులు పాల్గొన్నారు.

## ఎండల తీవ్రతపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**ప్రజాపక్షం/కారేపల్లి:** రోజురోజుకు పెరుగుతున్న ఎండల తీవ్రత దృష్ట్యా ప్రజలు తగిన జాగ్రత్తలు పాటించాలని వైరా మాజీ ఎంఎల్‌ఏ లావుడియా రాములు నాయక్ సూచించారు. అత్యవసర పని ఉంటే తప్ప ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు బయటికి రావొద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. చిన్న పిల్లలు, వృద్ధులు, అనారోగ్యంతో బాధపడుతున్న వారు మరింత అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. బయటకు వెళ్లాల్సి వస్తే తగినంత నీరు తాగడంతో పాటు తలకు గుడ్డ లేదా టోపీ ధరించాలని సూచించారు. రైతులు, కూలీలు, కార్మికులు మధ్యాహ్న వేళల్లో పనులు తగ్గించి ఉదయం లేదా సాయంత్రం సమయంలో పనులు చేసుకోవాలని కోరారు. ప్రజల ఆరోగ్యం ముఖ్యమని, ప్రతి ఒక్కరూ వేసవి ప్రభావం నుంచి తమను తాము రక్షించుకోవాలని పిలుపునిచ్చారు.

## ఘనంగా రాజీవ్‌గాంధీ వర్ధంతి



**ప్రజాపక్షం/కూసుమంచి:** భారత మాజీ ప్రధానమంత్రి, ఆధునిక భారత నిర్మాణ శిల్పి రాజీవ్‌గాంధీ వర్ధంతి సందర్భంగా కూసుమంచి ఎంఎల్‌ఏ క్యాంపు కార్యాలయం, కూసుమంచి గాంధీ చౌక్ నందు నిర్వహించిన వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని నివాళులు అర్పించారు. ఈసందర్భంగా రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి, ఆయన దేశాభివృద్ధికి చేసిన సేవలను స్మరించుకున్నారు. యువతకు సాంకేతిక విజ్ఞానాన్ని చేరువ చేయడంలో, దేశాన్ని ఆధునికీకరణ దిశగా నడిపించడంలో ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. ఈకార్యక్రమంలో ఎంఎల్‌ఏ క్యాంపు కార్యాలయం ఇంచార్జ్ భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, కూసుమంచి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బజ్జూరి వెంకటరెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ హాఫీజ్, సర్పంచులు కొండ కృష్ణవేణి, మహిపాల్, బానోతు నాగేశ్వరరావు, బదావత్ నరేష్, బొంగా నాయక్, మక్కా రామకృష్ణ, బోడా వీరు నాయక్, కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలపై అవగాహన సదస్సు

**ప్రజాపక్షం/మణుగూరు:** ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మణుగూరు నందు ఎయిడ్ స్వచ్ఛంద సంస్థ సమన్వయంతో బాల్య వివాహాల పై అవగాహనా కల్పిస్తూ బాల కార్మికులు బాలికల పై హత్యాచారాలపై, చిన్న వయసు లో పెళ్లి చేసుకోవడం వలన అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తు తాయని డాక్టర్ సునీల్ సూచించారు. హీట్ వేవ్ ను దృష్టిలో ఉంచుకొని ఎండ తీవ్రంగా ఉన్నందున ఎండలో తిరగరాదనీ తగినన్ని నీరు,పానియాలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పావని, ఎయిడ్ స్వచ్ఛ సంస్థ సీఎస్ఎం నాగుల జ్యోతి సూపర్ వైజర్స్ సత్తెమ్మ, స్వరూప రాణి, జానకి, అనసూర్య, రాంప్రసాద్, కృష్ణ, సత్య పాల్గొన్నారు.

# చారిత్రాత్మకంగా యంగ్ ఇండియా స్కూల్ నిర్మాణం

**-రూ.200కోట్ల నిధులతో నిర్మాణం**
**-నాణ్యమైన విద్యను అందించడమే ప్రభుత్వ ధ్యేయం**
**-జూన్ 2027కి పాఠశాల ప్రారంభం**
**-ఎమ్మెల్యే రాందాస్‌నాయక్**





**ప్రజాపక్షం/వైరా:** యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం తరతరాలకు గుర్తుండిపోయే చారిత్రాత్మక నిర్మాణం, రూ.200కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణం జరుగుతుందని వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ అన్నారు. గురువారం వైరాలో ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులను నిర్మాణాల కట్టడాలు గురించి నాణ్యత విధానాల గురించి అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా పాఠశాలకు మధిర రోడ్డు వైపు 30 షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణాలను ఏర్పాటు చేస్తున్నట్లు దానికి సంబంధించిన ప్రపోజల్ తయారు చేసేవిధంగా రాందాస్‌నాయక్ అధికారులను ఆదేశించారు. పాఠశాల వెనక నుండి మధిర నుండి తల్లాడ రోడ్డుకు నేరుగా 40 అడుగుల రోడ్డు నిర్మాణం చేపట్టనున్నట్లు అధికారులకు ప్రపోజల్ తయారు చేయాలని ఆదేశించారు. అనంతరం మీడియాతో ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ మాట్లాడుతూ 2027 విద్యా సంవత్సరానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ నిర్మాణం పనులు పూర్తి అవడం జరుగుతుంది. పనులు వేగవంతంగా జరుగుతున్నాయని తెలిపారు. రాష్ట్రంలోనే గ్రామీణ ప్రాంతాల్లో కాకుండా నియోకవర్గ కేంద్రంలో పలు రాష్ట్రాలకు వెళ్లే రహదారుల ప్రక్కన ఈ పాఠశాల నిర్మాణం చేపట్టడం జరిగిందని తెలిపారు. ప్రతి విద్యార్థి కార్పొరేట్ విద్యకు దీటుగా విద్యను అభ్యసించి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడడమే ప్రభుత్వ ధ్యేయమని ఆ ధ్యేయంతోనే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క యంగ్ ఇండియా స్కూల్‌లో ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఇందిరమ్మ పాలన వచ్చిన తర్వాత గురుకుల పాఠశాలల విద్యకు పెద్ద పీఠ వేయడం జరిగింది. విద్యతో పాటు వారికి మెనూ చార్జీలు పెంచడం, కాస్మొటిక్ చార్జీలు పెంచడం జరిగిందని తెలిపారు. ఇవాళ రాష్ట్రంలోనే గురుకులపాఠశాల విద్యార్థులు ర్యాంకులకు కూడా సాధించడం జరిగిందని తెఇలపారు. వైరా నియోజకవర్గానికి ఒక విద్యా మణిహారం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల అని ఆయన తెలిపారు. సంవత్సరం కాలంపాటు వైరాలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను కమ్మం డైట్ కళాశాలలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగింది. విద్యార్థుల వసతుల కోసంరూ.80లక్షలు నిధులు సంబంధించి లెటర్‌ను కలెక్టర్‌కు అందించడం జరిగిందని ఆయన తెలిపారు. వైరా మున్సిపాలిటీలో యంగ్ ఇండియా పాఠశాల నిర్మాణం చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస చైర్మన్ కట్ల సంతోస్, పిసిసి ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు, జిల్లా కాంగ్రెస్ మెడికల్ అండ్ హెల్త్ అధ్యక్షులు డాక్టర్ మురళీకృష్ణ, కాంగ్రెస్ మండల పట్టణ అధ్యక్షులు శీలం వెంకటనర్సిరెడ్డి, ఏదునూరు సీతారాములు, మచ్చా బుజ్జి, పమ్మి అశోక్, దొడ్డా పుల్లయ్య, మల్లు రామక్రిష్ణ, రేచర్ల రాముడు, ఆది ఆనందరావు, మున్సిపల్ ఏఈ శ్రీమన్య, ఏఈ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# రహదారులపై బైక్ స్టంట్లు చేస్తున్న యువకుల అరెస్ట్

**-సోషల్ మీడియా రీల్స్ కోసం ప్రమాదకర విన్యాసాలు**
**-యువతకు హెచ్చరిక జారీ చేసిన పోలీసులు**



**ప్రజాపక్షం/కూసుమంచి:** సోషల్ మీడియాలో లైకులు, రీల్స్ కోసం బహిరంగ రహదారులపై ప్రాణాపాయం కలిగించే విధంగా బైక్ స్టంట్లు చేస్తున్న ఇద్దరు యువకులను ఖమ్మం టాస్క్‌ఫోర్స్, కూసుమంచి పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ విషయాన్ని టాస్క్‌ఫోర్స్ ఏసీపీ సత్యనారాయణ వెల్లడించారు. ఇటీవల ఖమ్మం నగరంతో పాటు పరిసర ప్రాంతాల జాతీయ రహదారులపై ప్రమాదకర విన్యాసాలు చేస్తూ ప్రజలను భయాందోళనలకు గురి చేస్తున్న కూసుమంచి మండలం పెరికసింగారం గ్రామానికి చెందిన మాదవరపు శివ రామకృష్ణ(20), కోక్క తండాకు చెందిన బానోత్ జశ్వంత్(18)లను గురువారం కూసుమంచి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. బహిరంగ రహదారులపై అతివేగంతో బైక్‌లు నడుపుతూ స్టంట్లు చేయడం వల్ల వారి ప్రాణాలతో పాటు పాదచారులు, ఇతర వాహనదారుల ప్రాణాలకు కూడా ముప్పు ఏర్పడుతోందని పోలీసులు తెలిపారు. సోషల్ మీడియా పోస్టులను పోలీస్ సోషల్ మీడియా బృందం నిశితంగా పరిశీలిస్తోందని, ఇలాంటి చర్యలకు పాల్పడే వారిపై మోటార్ వాహన చట్టం, పబ్లిక్ న్యూసెన్స్ కింద కఠిన కేసులు నమోదు చేస్తున్నామని హెచ్చరించారు. బైక్ స్టంట్లు చేయడం చట్టరీత్యా నేరమని, నిర్లక్ష్యపు డ్రైవింగ్, రేసింగ్ వంటి చర్యలకు జైలు శిక్షతో పాటు భారీ జరిమానాలు విధించే అవకావం ఉందని స్పష్టం చేశారు. ముఖ్యంగా తల్లిదండ్రులు తమ మైనర్ పిల్లలకు బైక్‌లు ఇవ్వకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, పిల్లల రోజువారీ కార్యకలాపాలను గమనిస్తూ ప్రాణాపాయం కలిగించే పనులకు దూరంగా ఉండేలా కౌన్సిలింగ్ ఇవ్వాలని సూచించారు. యువత సోషల్ మీడియా ఆకర్షణకు లోనై ప్రాణాలను ప్రమాదంలో పెట్టుకోవద్దని పోలీసులు విజ్ఞప్తి చేశారు. ప్రజల భద్రతకు భంగం కలిగించేలా ఎవరైనా వ్యవహరిస్తే స్థానిక పోలీసులకు లేదా డయల్ 100కు సమాచారం అందించాలని కోరారు.

# ఉపాధి కూలీల కష్టాలు పట్టించుకోండి

**-విబిజీ రామ్‌జీ చట్టం రద్దు చేయాలి**



**ప్రజాపక్షం/ములకలపల్లి:** విబిజీ రామ్ జీ చట్టాన్ని వెంటనే రద్దు చేసి, ఉపాధి హామీ పనుల్లో అమలు చేస్తున్న రోజుకు రెండు ఫోటోలు విధానాన్ని ఉపసంహరించుకోవాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మచ్చా వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. గురువారం ములకలపల్లిలో ఉపాధి హామీ కార్మికుల సమస్యలపై సంఘం ఆధ్వర్యంలో ప్రదర్శన, ధర్నా నిర్వహించారు. ఉపాధి కూలీల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని పని దినాలు 200 రోజులకు పెంచాలని, రోజుకు రూ 600 కూలీ ఇవ్వాలని, పని ప్రదేశాల్లో కనీస సౌకర్యాలు కల్పించాలని ఆయన కోరారు. ఎండల తీవ్రతలో రెండు ఫోటోలు విధానం కార్మికులకు భారమవుతోందని, ఎవరైనా మరణిస్తే రూ 10లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా, మండల నాయకులు అన్నవరపు కనకయ్య, ముదిగొండ రాంబాబు, మాలోతు రావుజ, గౌరి నాగేశ్వరరావు, పోడియం వెంకటేశ్వర్లు, నిమ్మల మధు, కుంజా రాంమూర్తి, పాయం అమల, జగ్గు, హేమని, సామిని సారయ్య, పులి వెంకటేశ్వర్లు, ఓరుగంటి నరేష్, పోడియం దినేష్, శివ, కీసరి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణాలు తీస్తున్న డివైడర్లు..!

**-సూచిక బోర్డులు లేక ప్రమాదాలు**
**-ఆర్‌అండ్‌బి శాఖ నిర్లక్ష్యంపై ప్రజల ఆగ్రహం**



**ప్రజాపక్షం/అశ్వాపురం:** అశ్వాపురం మండలంలోని మణుగూరు, కొత్తగూడెం ప్రధాన రహదారిపై వరుస ప్రమాదాలు చోటు చేసుకోవడం ప్రజల్లో తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. బుధవారం రాత్రి బొగ్గు లోడ్‌తో వెళ్తున్న ఓ లారీ అదుపు తప్పి డివైడర్‌పైకి దూసుకెళ్లిన ఘటన స్థానికులను కలవరపరిచింది. అదృష్టవశాత్తూ ఈ ఘటనలో పెద్ద ప్రమాదం తప్పినా, పరిస్థితి ఇలాగే కొనసాగితే మరిన్ని ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందని ప్రజలు హెచ్చరిస్తున్నారు. ప్రధాన రహదారిపై ఇటీవల ఏర్పాటు చేసిన డివైడర్ల వద్ద సరైన హెచ్చరిక సూచిక బోర్డులు, రిఫ్లెక్టర్లు, రేడియం స్టిక్కర్లు లేకపోవడం ప్రమాదాలకు ప్రధాన కారణమవుతోందని వాహనదారులు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో తగినంత వీధి వెలుతురు లేకపోవడంతో డివైడర్లు స్పష్టంగా కనిపించడం లేదని చెబుతున్నారు. డివైడర్ ఎక్కడ ప్రారంభమవుతోంది. ఎక్కడ ముగుస్తోంది అన్నది అర్థంకాక వాహనాలు ఒక్కసారిగా అదుపు తప్పి ప్రమాదాలకు గురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదే ప్రాంతంలో గత నెల 29న ఏటూరునాగారం నుంచి వస్తున్న ఓ కారు ప్రమాదానికి గురికాగా, కారులో ప్రయాణిస్తున్న వారిలో ఒకరు మృతి చెందగా, మరొకరు తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. అయినప్పటికీ అధికారులు ఇప్పటి వరకు తగిన భద్రతా చర్యలు చేపట్టకపోవడం ప్రజల్లో ఆగ్రహం రేపుతోంది. రోడ్డు నిర్మాణ పనులను హడావుడిగా పూర్తి చేసి కనీస భద్రతా ప్రమాణాలు పాటించలేదని స్దానికులేఉ మండిపడుతున్నారు. ప్రధాన రహదారి పక్కనే గోదావరి పైప్‌లైన్ ఉండటంతో వాహనాలు నిలిపివేసే పరిస్థితులు ఏర్పడి మరిన్ని ప్రమాదాలకు దారితీసే అవకాశం ఉందని పేర్కొంటున్నారు. ముఖ్యంగా భారీ వాహనాల డ్రైవర్లు రాత్రి వేళల్లో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఎదురుగా వచ్చే వాహనాల లైట్ల వెలుతురులో డివైడర్లు కనిపించకపోవడం వల్ల ప్రమాదాలు తప్పడం లేదని వాపోతున్నారు. ఇప్పటికైనా ఆర్‌అండ్‌బి శాఖ అధికారులు స్పందించి వెంటనే హెచ్చరిక బోర్డులు, రిఫ్లెక్టర్లు, రేడియం స్టిక్కర్లు, హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేసి ప్రమాదాలను నివారించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. మరో ప్రాణనష్టం జరిగే లోపు చర్యలు తీసుకోకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరిస్తున్నారు.

# కాంట్రాక్ట్ కార్మికుల పెండింగ్ సర్క్యులర్‌లను జారీ చేయాలి

**- వడదెబ్బకు గురికాకుండా చర్యలు తీసుకోవాలి**
**- ఏఐటియూసి కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని**



**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** సింగరేణిలోని పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు ఏప్రిల్ 1 నుండి అమలు కావాల్సిన పెరిగిన డిఏ, ఇఎస్ఐ సర్క్యులర్లను యాజమాన్యం తక్షణమే ఏఐటియూసి కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య డిమాండ్ చేశారు. గురువారం కొత్తగూడెం కార్పొరేట్‌లోని సివిల్ విభాగం వద్ద కాంట్రాక్ట్ కార్మికులతో కలిసి నరిసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేలాదిమంది కార్మికుల సమస్యలను నెలలు తరబడి పెండింగ్‌లో పెట్టడం సరికాదని ఆవేదన వ్యక్తం చేశారు. గుర్తింపు కార్మిక సంఘం అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య విజ్ఞప్తి మేరకు సిఅండ్‌ఎండి అంగీకరించిన ఫిబ్రవరి 12 నాటి నో వర్క్ నో పెనాల్టీ సర్క్యులర్‌ను త్వరగా ఇవ్వాలన్నారు. ప్రస్తుతం తీవ్రమైన ఎండల నేపథ్యంలో కాంట్రాక్ట్ కార్మికులు రోడ్లమీద మండుటెండలో పనులు చేస్తూ అనారోగ్యాల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ సూచనల మేరకు మధ్యాహ్న వేళల్లో పనులు చేయనివ్వరాదని, వడదెబ్బకు గురికాకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. గతంలో మాదిరిగా కాకుండా ప్రస్తుతం సరఫరా చేస్తున్న ఓఆర్ఎస్ ప్యాకెట్లలో నాణ్యత లేదని, నాణ్యమైన వాటిని సరఫరా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియూసి నాయకులు ఎస్ భాస్కర్, సునీల్, సంపత్, గణేష్, మహేందర్, శంకర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఐఎమ్‌డబ్ల్యూఎఫ్‌లో కొత్తగూడెం నాయకులకు చోటు



**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** ఇండియన్ మైన్స్ వర్కర్స్ ఫెడరేషన్ (ఐఎమ్‌డబ్ల్యూఎఫ్) లో సింగరేణి కాలరీస్ వర్కర్ యూనియన్ (ఏఐటియూసి అనుబంధం) నాయకులకు చోటు దక్కింది. చోటు దక్కిన వారిలో ఐఎమ్‌డబ్ల్యూఎఫ్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా వాసిరెడ్డి సీతారమయ్య, సహాయ కార్యదర్శిగా కొరిమి రాజ్ కుమార్, జాతీయ కౌన్సిల్ సభ్యులుగా వంగ వెంకట్, వీరస్వామి ఉన్నారు. గురువారం ఒడిస్సా రాష్ట్రంలోని పూరీలో ఘనంగా ప్రారంభమైన 14వ ఐఎమ్‌డబ్ల్యూఎఫ్ మహాసభ రెండో రోజు ఉత్సాహ భరిత వాతావరణంలో జరిగింది. దేశంలోని వివిధ గనుల ప్రాంతాల నుండి కార్మిక ప్రతినిధులు, నాయకులు కార్మిక సమస్యలు, గనుల రంగ అభివృద్ధి కార్మిక హక్కుల పరిరక్షణపై విస్తృతంగా చర్చించారు. ఎన్నికైన ప్రతినిధులు ఈ సందర్భంగా హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎన్నికైన ప్రతినిధులు మాట్లాడుతూ గని కార్మిక సమస్యల పరిష్కారం కోసం, ఉద్యోగ భద్రత, సంక్షేమ పథకాల అమలు, కార్మిక హక్కుల సాధన కోసం సంఘటిత పోరాటాలను మరింత బలోపేతం చేస్తామని హామీ ఇస్తూ భవిష్యత్‌లో మరింత సమర్థవంతంగా పనిచేస్తామన్నారు. ఈ సభ కార్మిక ఉద్యమాలకు కొత్త దిశా నిర్దేశాం చేస్తూ దేశవ్యాప్తంగా గనుల కార్మికుల్లో నూతన ఉత్సాహాన్ని నింపిందని నాయకులు పేర్కొన్నారు.

# లబ్ధిదారులకు సిఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ



**ప్రజాపక్షం/మణుగూరు:** మణుగూరులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో అశ్వాపురం మండలానికి చెందిన 17 మంది లబ్ధిదారులకు మొత్తం రూ. 1,50,000 విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్‌ఎఫ్) చెక్కులను పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద కుటుంబాలకు సీఎం సహాయనిధి ఎంతో ఉపయోగకరంగా నిలుస్తోందని తెలిపారు. ప్రజలకు అవసరమైన ప్రతి సహాయం అందేలా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు. సీఎంఆర్‌ఎఫ్ ద్వారా అందిన ఆర్థిక సహాయం తమకు ఎంతో ఉపయుక్తంగా ఉందని లబ్ధిదారులు ఎమ్మెల్యే పాయం కి మరియు రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓరుగంటి రమేష్, గాదె కేశవరెడ్డి, వేముల విజయ్, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## డివైడర్ పైకి దూసుకెళ్లిన బొగ్గు లారీ

**-వెలుతురు, హెచ్చరిక బోర్డుల లేమితో ప్రమాదం**



**ప్రజాపక్షం/అశ్వాపురం:** అశ్వాపురం మండల కేంద్రంలోని ఆర్‌అండ్‌బి కార్యాలయం సమీపంలో బుధవారం రాత్రి ప్రమాదం చోటు చేసుకుంది. మణుగూరు నుంచి కొత్తగూడెం వైపు బొగ్గు లోడ్‌తో వెళ్తున్న ఓ లారీ అదుపు తప్పి డివైడర్‌పైకి దూసుకెళ్లింది. స్థానికుల వివరాల ప్రకారం ప్రమాదం జరిగిన ప్రాంతంలో సరైన వీధి వెలుతురు లేకపోవడం, డివైడర్ వద్ద హెచ్చరిక సూచిక బోర్డులు, రిఫ్లెక్టర్లు లేకపోవడం వల్లే ఈ ఘటనలు జరిగినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా డివైడర్ ప్రారంభం, ముగింపు ప్రాంతాలు స్పష్టంగా కనిపించకపోవడంతో రాత్రి వేళల్లో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారు తెలిపారు. ఈ ఘటనలో ప్రాణనష్టం తప్పినప్పటికీ, తరచూ ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే ఆర్‌అండ్‌బి శాఖ స్పందించి రహదారిపై తగిన లైటింగ్ ఏర్పాటు చేయడంతో పాటు హెచ్చరిక బోర్డులు, రిఫ్లెక్టర్లు ఏర్పాటు చేసి ప్రమాదాలను నివారించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## చింతకుంట వాసుల దాహార్తి తీర్చిన పాయం



**ప్రజాపక్షం/అశ్వాపురం:** అశ్వాపురం మండలం మల్లెలమడుగు గ్రామ పంచాయితీ పరిధిలోని చింతకుంట గ్రామంలో తాగునీటి సమస్యను ఎంఎల్‌ఏ పాయం వెంకటేశ్వర్లు పరిష్కరించడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. గత 15 ఏళ్లుగా సుమారు 60 కుటుంబాలు నివసిస్తున్న ఈ గ్రామంలో తాగునీరు, విద్యుత్ సదుపాయాల లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామ సమస్యలను స్థానిక సర్పంచ్ మచ్చా నరసింహారావు ద్వారా తెలుసుకున్న ఎంఎల్‌ఏ పాయం వెంకటేశ్వర్లు నిధులు మంజూరు చేసి అధికారులతో మాట్లాడి కొత్తబోరు వేయించారు. దీంతో గ్రామ ప్రజలకు తాగునీటి సమస్య నుంచి ఊరట లభించింది. అలాగే చింతకుంట గ్రామానికి విద్యుత్ లైన్ కూడా మంజూరు చేయించగా, అటవీ శాఖ అనుమతులు రాగానే పనులు ప్రారంభం కానున్నట్లు తెలిపారు. గ్రామస్తులు ఎంఎల్‌ఏకు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఓరుగంటి బిక్షమయ్య, సీనియర్ నాయకులు గాదే కేశవరెడ్డి, ఊస అనిల్, ఓరుగంటి రమేష్ బాబు, బూరెడ్డి వెంకటరెడ్డి, సర్పంచు కుంజా జాను, ఉప సర్పంచ్ హర్షా నాయక్, నాయకులు తూము వీరరాఘవులు, బేతం రామకృష్ణ, బచ్చు వెంకటరమణ, కొండాబత్తుల ఉపేందర్, బరాజు సంపత్, పద్దం రాజు, పద్దం నరసింహారావు, తెల్లం నాగరాజు, కుంజా భాస్కర్, కొమరం శ్రీను, చెంచల రాము, గుర్రం చెన్న య్య, సామకూరి వెంకన్న, వేముల విజయ్, కోలా శశికాంత్, తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్‌గాంధీ ఆశయాలు చిరస్మరణీయం

**-వర్ధంతి సందర్భంగా రోగులకు పండ్లు పంపిణీ**



**ప్రజాపక్షం/బూర్గంపాడు:** భారతదేశంలో సమాచార సాంకేతిక విప్లవానికి పునాదులు వేసిన దార్శనిక నాయకుడు మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ అని బూర్గంపాడు గ్రామ సర్పంచ్ మందా నాగరాజు అన్నారు. గురువారం రాజీవ్‌గాంధీ 35వ వర్ధంతి సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. 21వ శతాబ్దపు భారతదేశానికి బలమైన పునాదులు వేసిన నాయకుడు రాజీవ్‌గాంధీ అని, టెలికాం, ఐటీ రంగాల్లో ఆయన తీసుకున్న నిర్ణయాలు దేశానికి దిశానిర్దేశం చేశాయని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి వైద్యుడు అమరేందర్ రెడ్డి, బి బ్లాక్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బర్ల నాగమణి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఎస్‌కే చోటే, కాంగ్రెస్ నాయకులు కైపు శ్రీనివాసరెడ్డి, కేసుపాక మహేష్, కేసుపాక రాజేష్, గొర్ల సంపత్, ఓబునేని రాజ్‌కుమార్, మందా యుగంధర్, తగిర్స పండు, గంటా వేణుగోపాల్, మచ్చా సిద్ధార్థ, కొమ్ము బాలు, జుంజునూరు చైతన్య, తదితరులు పాల్గొన్నారు.

## కనీస వేతనాల పెంపు హర్షణీయం

**-కార్మిక కుటుంబాలకు ఊరట:ఐఎన్‌టీయూసీ అధ్యక్షుడు గొనె రామారావు**



**ప్రజాపక్షం/బూర్గంపాడు:** తెలంగాణ రాష్ట్రంలో 73 షెడ్యూల్‌కు సంబంధించిన కనీస వేతనాలను పెంచడం హర్షణీయమని ఐఎన్‌టీయూసీ అధ్యక్షుడు గొనె రామారావు అన్నారు. గత 10 ఏళ్లుగా పెరగని కనీస వేతనాలను ప్రస్తుత ప్రభుత్వం పెంచడం ద్వారా రాష్ట్రంలోని సుమారు కోటి 11లక్షల మంది కార్మిక కుటుంబాలకు మేలు జరుగుతుందని తెలిపారు. పెరుగుతున్న ధరలు, జీవన వ్యయాల నేపథ్యంలో ఈ నిర్ణయం కార్మికులకు ఆర్థిక భద్రత కల్పిస్తుందని పేర్కొన్నారు. ప్రత్యేకంగా కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ రంగాల్లో పని చేస్తున్న యువ ఉద్యోగులకు ఈ నిర్ణయం ప్రయోజనకరమని చెప్పారు. రాష్ట్ర కనీస వేతన మండలి సభ్యుడిగా ఉన్న యారం పిచ్చిరెడ్డి వేతనాల పెంపులో కీలక పాత్ర పోషించారని కొనియాడారు. కార్మిక సంక్షేమానికి ప్రాధాన్యత ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, కనీస వేతన మండలి ఛైర్మన్ డాక్టర్ జనక్ ప్రసాద్‌తో పాటు సంబంధిత మంత్రి వర్గ సభ్యులకు కార్మికుల తరపున కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజా సమస్యలను పరిష్కరించాలని మంత్రి పొంగులేటికి వినతి



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** పట్టణంలోని ఎంఆర్ గార్డెన్ లో జరిగిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో పలు రకాల సమస్యలు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ ఆధ్వర్యంలో గురువారం రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే డా. మట్టా రాగమయి దృష్టికి తీసుకెళ్లి వినతి పత్రాలు అందజేశారు. సత్తుపల్లి పట్టణంలో అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరారు. అదేవిధంగా చెరుకుపల్లి పంచాయతీ తుమ్మల నగర్ గ్రామంలో గత 40 ఏళ్లుగా పోడు కొట్టి సాగు చేసుకుంటున్న భూములను, గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం హరితహారం పేరుతో మొక్కలు వేయడం జరిగిందని వాటిని తొలగించి, పేద గిరిజనులకు చెందేలా చర్యలు చేపట్టాలని మంత్రి దృష్టికి తీసుకెళ్ళినట్లు దండు తెలిపారు. ఆర్ ఓ ఎఫ్ ఆర్ పట్టాలు పొందిన భూమిలో ఇల్లు కట్టుకుంటున్న వికలాంగుడైన తాటి వీరభద్రం ఇంటిని ఫారెస్ట్ అధికారులు అడ్డుకుంటున్నారని ఆ ఇంటి నిర్మాణం చేపట్టే విధంగా చర్యలు చేపట్టాలని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన మంత్రి ఫారెస్ట్ అధికారులు పిలిపించి సమస్య సాల్వ్ చేయాలని, ఇంటి నిర్మాణానికి చర్యలు తీసుకోమని ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. వేంసూరు మండల ఏపీఓ ఇంచార్జ్ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే పద్ధతిల్లో మాట్లాడుతున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన చట్టాన్ని హేళనగా మాట్లాడుతున్నారని మంత్రి దృష్టికి తీసుకెళ్ళారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు తాటి వీరభద్రం, తాటి రాజులు, తాటి కుమారి, మహిళా సమైక్య జిల్లా కోశాధికారి ఎస్కే రంజాన్ బి, రైతులు దండు అప్పారావు, కాటాల వెంకటరామయ్య, తాటి రాజమ్మ, రామానగరం సర్పంచ్ ఒంటెద్దు సాయిలువెంకటమ్మ, గడ్డం రాజులు, తిరుపతమ్మ, వేంసూరు మండలం ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

# సుందర పట్టణంగా వైరా

-రింగు రోడ్డులో షాపింగ్ కాంప్లెక్స్
-వేగంగా అభివృద్ధి పనులు
-ఎమ్మెల్యే రాందాస్‌నాయక్



**ప్రజాపక్షం/వైరా:** సుందర స్వప్నంగా మారబోతున్న వైరా రూపురేఖలు శరవేగంగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ అన్నారు. గురువారం రాందాస్‌నాయక్ మాట్లాడుతూ వైరా రింగు రోడ్డు వద్ద రూ.7.50కోట్లతో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులకు త్వరలోనే శంకుస్థాపన చేయడం జరుగుతుంది. దానికి సంబంధించిన ప్రతిపాదన సిద్ధమవుతున్నాయని తెలిపారు. అభివద్ధిలో అగ్రగామిగా వైరా మున్సిపాలిటీని తీర్చిదిద్దుతానని ఆయన తెలిపారు. స్టేడియం నిర్మాణం పనులు రింగు రోడ్డుతో పాటు పర్యాటక ప్రాంతాలను సుందరంగా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. వైరా మున్సిపాలిటీకి వనరులు వచ్చే విధంగా నూతన కాంప్లెక్స్ ఏర్పాటు జరుగుతుందని అన్నారు. ప్రమాదాలను సుందరంగా రింగు రోడ్డు ఏర్పాటు త్వరలో ప్రారంభమవుతాయని, ఇప్పటికే పలు అభివృద్ధి పనులు కోసం నిధులు మంజూరీకి ప్రతిపాదన పంపడం జరిగింది. త్వరలోనే వస్తాయని అన్నారు. మున్సిపాఇటీలోని ప్రతి వార్డులో అభివృద్ధి పనులు జరుగుతాయి. సిసి రోడ్లు ఏర్పాటు చేయడం జరుగుతుంది. డ్రైనేజీలు ఏర్పాటు చేయడం జరుగుతుంది. న్ఎస్‌పి క్వార్టర్స్ శిధిలావస్థ భవనాలను తొలగించి త్వరలోనే అక్కడ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు ఆయన తెలిపారు. ప్రజాపాలనలో ప్రతి అడుగు ప్రజల అభివృద్ధి కోసమేనని వంద పడకల హాస్పిటల్ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. కార్పొరేట్ వైద్యం సైతం వైరాలో ప్రభుత్వం అందించనుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్, పిసిసి ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు, జిల్లా కాంగ్రెస్ మెడికల్ అండ్ హెల్త్ అధ్యక్షులు డాక్టర్ మురళీకృష్ణ, కాంగ్రెస్ మండల పట్టణ అధ్యక్షులు శీలం వెంకటనర్సిరెడ్డి, ఏదునూరు సీతారాములు,మ చ్చా బుజ్జి, పమ్మి అశోక్, దొడ్డా పుల్లయ్య, మల్లు రామకృష్ణ, రేచర్ల రాముడు, ఆది ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎండల తీవ్రత దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### జూలూరుపాడు ఎంపీవో తులసిరాం



**ప్రజాపక్షం/జూలూరుపాడు:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఉష్ణోగ్రతల తీవ్రత రోజు రోజుకు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జూలూరుపాడు మండల ప్రజలను ఉద్దేశించి ఎంపీవో తులసిరామ్ పలు సూచనలు సూచించారు. అత్యవసర సమయాలలో బయటికి వెళ్లాల్సి వస్తే గొడుగులు, చేతి రుమాలు, టవల్స్ వినియోగించాలని బయట పదార్థాలు తినకూడదని, ఎక్కువగా నీళ్లు, పళ్ళ రసాలు, కొబ్బరి నీళ్లు, మజ్జిగ వంటి ద్రవపదార్థాలు తీసుకోవాలని ఎవరైనా వడదెబ్బకు గురైతే వెంటనే దగ్గరలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి చికిత్స పొందాలని ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు ఎండలో బయట తిరగొద్దని వడదెబ్బ తలిగే అవకాశం ఉందన్నారు ఎండల తీవ్రతకు ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా ఎప్పటికప్పుడు తగిన చర్యలు చేపడుతున్నామన్నారు.అన్ని గ్రామ పంచాయతీలలో నీటి కొరత లేకుండా తగు చర్యలు చేపట్టామని అన్ని పంచాయతీలలో సర్పంచులు చలివేంద్రాలు ఏర్పాటు చేశారని, ఆరోగ్య ఉప కేంద్రాల లలో గ్రామ ప్రజలకు సరిపడా ఓఆర్ఎస్ అందుబాటులో ఉన్నాయని ప్రజలు వినియోగించు కోవాలన్నారు.

## దళారులను నమ్మి మోసపోకండి : కట్ల



**ప్రజాపక్షం/వైరా:** వైరా మున్సిపాలిటీ పరిధిలోని 20 వార్డుల ప్రజలకు, వ్యాపారస్థులకు ధర దళారులను నమ్మకండి నేరుగా సమస్యలపై కార్యాలయానికి రండి అని వైరా మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్ తెలిపారు. ఈ సందర్భంగా కట్ల సంతోష్ మాట్లాడుతూ వైరా మున్సిపాలిటీలో నిర్మించుకుంటున్న నూతన భవనాల అనుమతులు కొరకు, పాత ఇళ్లకు మున్సిపాలిటీలో ఇంటి నెంబర్ల కొరకు, ఇంటి పన్నులు అధికంగా వస్తే వాటిని తగ్గిస్తామని, అదేవిధంగా వ్యాపారస్థుల వద్ద ట్రేడ్ లైసెన్స్ ఫీజులు రెన్యువల్ విషయంలో మున్సిపాలిటీ సిబ్బంది కొంతమంది ప్రజలు తప్పుదోవ పట్టించి మున్సిపాలిటీ ఆదాయాలకు గండికొడుతూ తప్పుడు మార్గంలో చేతివాటం ప్రదర్శిస్తున్నారు. ఇటీవల కాలంలో వైరా మున్సిపాలిటీ పరిధిలో పనిచేసే బదిలీలపై వెళ్లిన అధికారులు కూడా మున్సిపాలిటీలోని ప్రజలు వార ఇయొక్క అవసరాల కోసం బదిలీ అయిన విషయం తెలియక ఫోన్‌ల ద్వారా సంప్రదిస్తుంటే పనులు చేసి పెడతామంటూ డబ్బులు వసూలు చేస్తున్నారు. ఇటువంటి విషయాలు వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ దృష్టికి ఫోన్‌లో ప్రజలు వారి వద్ద డబ్బులు తీసుకొని మా పనులు చేయట్లేదు అంటూ తమ గోడును చెప్పుకున్నారు. వెంటనే ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ స్పందించి ఎవరైతే చేతివాటం ప్రదర్శిస్తున్నారు. అటువంటి సిబ్బందిని తొలగించాలని మున్సిపల్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రజలు వారి అవసరాల కోసం వైరా మున్సిపాలిటీకి నేరుగా వెళ్లి సంబంధిత అధికారుల ద్వారా పనులు చేయించుకోవాలని వైరా పట్టణప్రజలకు సూచించారు. అదేవిధంగా ఇంటి నెంబర్ల కోసం కొన్ని ప్రైవేటు సంస్థల వద్దకు ఆన్‌లైన్లో అప్లికేషన్ చేసుకోవడం కొరకు వెళుతుంటే వారిని సక్రమమైన మార్గంలో ఇంటినెంబర్లు ఇస్తే మున్సిపాలిటీకి అధిక మొత్తంలో డబ్బులు కట్టాల్సి వస్తుందని, మేమైతే అంత డబ్బులు మున్సిపాలిటీకి కట్టకుండా నామినల్ ఫీజుతో సరిపుచ్చుతామని మున్సిపాలిటీ కట్టే డబ్బులో సగం డబ్బులు మాకు చెల్లించండి బారీ మొత్తంలో చేతివాటం ప్రదర్శిస్తున్న సంగతి కూడా వైరా శాసనసభ్యులు రాందాస్‌నాయక్‌కి ఫిర్యాదులు రావడంతో వీటన్నింటిపై దర్యాప్తు జరిపించాలని వైరా పోలీస్‌శాఖ వారికి ఎమ్మెల్యే రాందాస్ నాయక్‌కి ఫిర్యాదులు రావడంతో వీటన్నింటిపై దర్యాప్తు జరిపించాలని వైరా పోలీస్‌శాఖ వారికి ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ ఆదేశించండి జరిగింది. కాబట్టి ఇప్పటికైనా ప్రజలు దళారులను మధ్యవర్తులను నమ్మకుండా వారి యొక్క అవసరాలు ఏమైనా ఉంటే నేరుగా వైరా మున్సిపాలిటీ అధికారులు సంప్రదించి వారి యొక్క పనుల విషయంలో ఏదైనా ఇబ్బందులు జరిగితే మున్సిపల్ చైర్మన్‌కి, వైస్ చైర్మన్‌ని సంబంధిత వార్డు కౌన్సిలర్‌లకు వివరించాలని కట్ల సంతోష్ తెలిపారు.

## విద్యుదాఘాతంతో చిన్నారి మృతి



**ప్రజాపక్షం/తల్లాడ :** విద్యుత్ ఘాతానికి గురై ఓ చిన్నారి మృతి చెందిన విషాద సంఘటన తల్లాడ మండలం నారాయణపురంలో గురువారం జరిగింది. స్థానికులు, బంధువులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. గ్రామానికి చెందిన కంభంపాటి కార్తీక అనే చిన్నారి స్థానికంగా నిర్మాణంలో ఉన్న ఒక భవనం వద్ద ఆడుకుటూ ప్రమాదవశాత్తూ విద్యుత్ వైర్లను తాకింది. దీంతో విద్యుత్ షాక్‌కు గురై తీవ్రంగా గాయపడగా చిన్నారిని కుటుంబీకులు ఆసుపత్రికి తరలించగాఅప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. దీంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## 'ప్రజాపాలన ప్రగతి'లో సమస్యలు పరిష్కారం

### -ఎమ్మెల్యే రాందాస్‌నాయక్



**ప్రజాపక్షం/వైరా:** తెలంగాణ ప్రభుత్వం 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మున్సిపల్ శాఖ, ఎంఈఎంపిఏ, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో కౌమార బాలికలకు హెల్త్ క్యాంప్ వైరా మండలంలో వివిధ సబ్ సెంటర్‌లలో నిర్వహించారు. వైరా బాలాజి నగర్‌లోని సబ్ సెంటర్‌లో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ మాట్లాడుతూ ప్రజాపాలన ప్రగతి కార్యక్రమంలో రాష్ట్రవ్యాప్తంగా మంచి స్పందన లభించింది. ప్రతి శాఖపై ప్రత్యేక పట్టు సాధించే విధంగా ప్రజల సంతకు పాలన చేరే విధంగా ఈ కార్యక్రమం రూపొందించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కాపా చంద్రకళ, వైస్ చైర్మన్ కట్ల సంతోష్, కట్ల రంగారావు, జిల్లా కాంగ్రెస్ మెడికల్ అండ్ హెల్త్ అధ్యక్షులు కాపా మురళీకష్ణ, పట్టణ అధ్యక్షులు ఏదునూరి, పమ్మి అశోక్, ప్రాజెక్ట్ డైరెక్టర్ పద్మజ, పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ శ్రీహర్ష, ఏఎన్ఎంలు, పలువురు వైద్య, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## వి.బి.జి రాంజీ పథకాన్ని రద్దు చేయాలి




**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ :** విబిజి రాంజీ పథకాన్ని రద్దు చేసి..మహాత్మగాంధీ ఉపాధిహామీ చట్టాన్ని కొనసాగించాలని ప్రగతిశీల వ్యవసాయ కార్మికసంఘం రాష్ట్ర సహాయకార్యదర్శి బందెల వెంకయ్య డిమాండ్ చేశారు. గురువారం ఖమ్మం రూరల్ మండలం ఎంవీ,పాలెం గ్రామంలో మండల కమీటీ ఆధ్వర్యంలో ఉపాధీకూలీల పని ప్రదేశాన్ని పరిశీలించారు. అనంతరం వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కార్మికులనుద్దేశించి ఆయన మాట్లాడుతూ...2005 సంవత్సరంలో చట్టం చేయడం జరిగిందని కానీ ఇప్పుడు మార్చడం సరికాదన్నారు. ప్రధానీ మోడీ 2014నుంచి ఈ చట్టాన్ని రద్దు చేయటానికి ఎన్నో కుట్రలు చేశారని మండిపడ్డారు. ఇది పేద ప్రజలకు అన్యాయం చేయడం రాజకీయ కక్ష్య సాధింపు తప్పా మరొకటి కాదన్నారు. 100సంవత్సరాలకు పైగా ప్రజా సంఘాలు, ప్రతిపక్ష పార్టీలు ఉద్యమాలు చేసి సాధించిన గొప్ప పోరాటగాథను కనుమరుగు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు రెంటాల యాదగిరి, అవిదేని వెంకన్న, బుర్ర మల్లయ్య, కందుల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రంలో మొక్కజొన్న బస్తాలు దగ్ధం



**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ :** ఖమ్మంరూరల్ మండలంలోని తీర్థాలలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాంలో మొక్కజొన్న బస్తాలు దగ్ధమైన సంఘటన గురువారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం...కేంద్రం సమీపంలో రైతులు పొలాల్లో చెత్తకు నిప్పంటించడంతో అవి గాలి ద్వారా బస్తాలకు అంటుకున్నాయి. అక్కడే ఉన్న రైతులు ఆర్పేందుకు యత్నించినప్పటికీ అదుపులోకి రాలేదు. ఫైర్ ఇంజిన సిబ్బందికి సమాచారం అందించినప్పటికీ స్పందించపోవడంతో నష్టం పెద్ద ఎత్తున జరిగింది. సుమారు 100బస్థాల ధాన్యం దగ్ధమైనట్లు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలిని రైతులు వేడుకుంటున్నారు.

## జేఎన్టీయు ఫలితాల్లో ప్రియదర్శిని విద్యార్థినుల ప్రతిభ




**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ :** ఏదులాపురంమున్సిపాలిటీపరిధిలోని ప్రియదర్శిని మహిళా ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థినిలు జేఎన్టీయు ఫలితాలలో ప్రతిభను కనబరిచారు. ఈ మేరకు ప్రిన్సిపల్ డాక్టర్ బి.గోపాల్ గురువారం ప్రకటనలో వివరాలు వెల్లడించారు. ఏఐటి విభాగానికి చెందిన ఆర్ రితిక 9.11, యం శరణ్య 8.83, కె. సౌగంధిక 8.7, సిఎస్ఎం విభాగంలో కె.రీతిక 8.4, యం కౌషర్ 8.4, యస్ డి రూప 8.4, సియస్ విభాగంలో యం జ్యోత్స్న 8.80, కె.మేఘన 8.7, యం మనీష 8.6, ఇసిఇ విభాగంలో బి.సింధూజ 8.31, యం సింధు 7.9, కె.మౌనిక 7.7 జీపీఏలు సాధించారు. ఈ సందర్భంగా 90శాతం ఉత్తీర్ణతను సాధించిన విద్యార్థినిలను చైర్మన్ కాటేపల్లి నవీన్‌బాబు ప్రత్యేకంగా అభినందించారు.

# బాల బాలికలు చదువుతోపాటు క్రీడల పట్ల ఆసక్తి కనపర్చాలి

**- కొత్తగూడెం నగర మేయర్ మూడ్ గణేష్**




**ప్రజాపక్షం/చుంచుపల్లి :** బాల బాలికలు చదువుతోపాటు క్రీడల పట్ల ఆసక్తి కనపర్చాలని కొత్తగూడెం నగర మేయర్ మూడ్ గణేష్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈ నెల 18వ తేదీ నుండి ప్రారంభమైన యూత్ ఫెస్టివల్‌ను పురస్కరించుకొని జిల్లా స్పోర్ట్స్ అథారిటి ఆధ్వర్యంలో త్రీ ఇంక్లైన్‌లోని తెలంగాణ క్రీడామైదానం నందు కొనసాగుతున్న రెజ్లింగ్ వేసవి శిక్షణ శిబిరంలో పాల్గొంటున్న 50 మంది బాల బాలికలకు గురువారం ఉదయం వివిధ కేటగిరీలలో రెజ్లింగ్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీల ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన నగర్ మేయర్ మూడ్ గణేష్ కార్యక్రమాన్ని లాంచనంగా ప్రారంభించారు. అనంతరం వీరి సమక్షంలో గంటపాటు బాల బాలికలకు వివిధ కేటగిరీలలో జరిగిన రెజ్లింగ్ పోటీలలో ప్రతిభ కనబరిచి వివిధ స్థాయిలలో గెలుపొందిన బాల బాలికలకు మేయర్ మూడ్ గణేష్, డిప్యూటీ మేయర్ లలిత, జిల్లా క్రీడాధికారి యం.పరంధామరెడ్డి, పతకాలను, సర్టిఫికెట్లను అందజేసారు. ఈ సందర్భంగా కొత్తగూడెం నగర మేయర్ మూడ్ గణేష్ మాట్లాడుతూ ముందుగా వేసవి శిక్షణ శిబిరంలో పాల్గొన్న బాల బాలికలను అభినందిస్తూ యూత్ ఫెస్టివల్‌లో భాగంగా జరిగిన రెజ్లింగ్ పోటీలలో సత్తా చాటి గెలుపొందిన వారిని అభినందించారు. బాల బాలికలంతా చదువుతోపాటు క్రీడల పట్ల ఆసక్తి కనబరచాలని ప్రభుత్వం క్రీడాకారులను అనేక విధాలుగా ప్రోత్సహిస్తుందని అందరూ సద్వియోగం చేసుకొని మంచి క్రీడాకారులుగా ఎదిగి చదువుతోపాటు ఉద్యోగాల్లో ప్రభుత్వం కల్పిస్తున్న క్రీడా రిజర్వేషన్ ద్వారా మంచి భవిష్యత్తు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. జిల్లా క్రీడా అధికారి పరంధామరెడ్డి మాట్లాడుతూ




జిల్లా కలెక్టర్ స్థానిక శాసనసభ్యులు నగర్ మేయర్లు డిప్యూటీ మేయర్లు సహకారంతో క్రీడాకారులకు అన్ని విధాలుగా శిక్షణ సామాగ్రిని అందించడం జరిగింది, కొన్ని క్రీడా మైదానాలు సిద్ధమయ్యాయి మరి కొన్ని త్వరలో పూర్తికానున్నాయని అన్నారు. బృందావనం వద్ద ఒక స్టేడియాన్ని ఏర్పాటు చేసేందుకు ఒక ప్రణాళిక రూపొందిచడం జరిగింది త్వరలో స్థానిక శాసనభ్యులు, కలెక్టర్, నగర్ మేయర్ సహకారంతో అది కూడా పూర్తి అయ్యి క్రీడాకారులకు త్వరలోనే అందుబాటులో రావాలని కోరుకుంటున్నానని అన్నారు. అనంతరం టిపిసిసి ప్రధాన కార్యదర్శి జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు నాగ సీతారాములు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిభావంతులైన క్రీడాకారులకు అన్ని రకాలుగా ప్రోత్సాహం అందిస్తుందని క్రీడాకారులకు జిల్లా స్పోర్ట్స్ అథారిటీ ద్వారా కావలసిన శిక్షణ సామాగ్రిని అందించడం జరుగుతుందని అన్నారు. జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి, రెజ్లింగ్ వేసవి శిక్షణ శిబిరం ఇంచార్జ్ పెదపాటి కాశీ హుస్సేన్ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో త్రీ ఇంక్లైన్ గ్రామపంచాయతీ సర్పంచ్ ఈసం ప్రవళిక, ఉప సర్పంచ్ పాల్తీయ లక్ష్మి, జిల్లా ఇండియన్ స్టైల్ రెజ్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బరిగెల భూపేష్, జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఆదినారాయణ, గుగులోతు కృష్ణ, బోడ గణేష్, పలువురు కోచ్‌లు, సీనియర్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి



**ప్రజాపక్షం/చంద్రుగొండ:** మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ వర్ధంతిని గురువారం స్థానిక ప్రధాన సెంటర్‌లో ఘనంగా నిర్వహించారు. రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి కాంగ్రెస్ నాయకులు నివాళులర్పించారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ 1984 నుంచి 1989 వరకు ప్రధానిగా పని చేసిన రాజీవ్ గాంధీ టెలికాం, ఐటీ రంగాలకు పునాది వేసిన దార్శనిక నాయకుడని కొనియాడారు. యువతకు ఓటు హక్కు వయస్సును 18 సంవత్సరాలకు తగ్గిస్తూ కీలక నిర్ణయం తీసుకున్నారని గుర్తు చేశారు. దేశ ప్రగతికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని, యువత ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నల్లమోతు వెంకటరమణ, సర్పంచ్ ఇస్లావత్ రుక్మిణి, నాయకులు రామారావు, అంకిరెడ్డి కృష్ణారెడ్డి, బోజ్యానాయక్, అంతటి రామకృష్ణ, ఇమ్రాన్, ఫజల్ బక్ష్, పుల్లయ్య, జాకీర్, నిమ్మగడ్డ శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# గృహ ప్రవేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే పాయం



**ప్రజాపక్షం/మణుగూరుః** ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా నిర్మించుకున్న నూతన గృహంలో లబ్ధిదారురాలు సాని కొమ్ము శ్రేయ గృహ ప్రవేశ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి కుటుంబానికి చేరేలా కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ, మండల అధ్యక్షులు, టౌన్ అధ్యక్షులు, మైనారిటీ అధ్యక్షులు, జిల్లా ముఖ్య నాయకులు, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, ముఖ్య నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పశువుల అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు : ఎస్‌పి



**ప్రజాపక్షం/మణుగూరుః** జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మణుగూరు సబ్ డివిజన్ పోలీసు అధికారులతో గురువారం నేర సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రాబోయే బక్రీద్ పండుగ సందర్భంగా శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకునే విధంగా దృష్టి సారించాలని అదేవిధంగా పశువుల అక్రమ రవాణా పై ప్రత్యేకంగా నిఘా ఉంచాలని తెలిపారు. అనంతరం అన్ని పోలీస్ స్టేషన్లలో నమోదైన పెండింగ్‌లో ఉన్న పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి కేసులో సమగ్ర దర్యాప్తును చేపట్టి ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని తెలిపారు. గంజాయి అక్రమ రవాణా,మట్కా,క్రికెట్ బెట్టింగులు లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.సామాన్య ప్రజానీకానికి ఇబ్బందులు కలిగించే విధంగా ప్రవర్తించే వ్యక్తుల పట్ల కఠినంగా వ్యవహరించాలని అన్నారు. అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రతి ప్రదేశంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునే విధంగా చేసి నేరాల నియంత్రణకు పాటుపడాలని అన్నారు. సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ ఉండాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా నిత్యం వాహన తనిఖీలు చేపడుతూ మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో మణుగూరు డిఎస్పి రవీందర్ రెడ్డి, ఇన్స్పెక్టర్లు నాగబాబు, అశోక్, వెంకటేశ్వర్లు, ఎస్సైలు సురేష్ , పి.వి.ఎన్ రావు, నగేష్, రాజేష్ ఇతర అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# నేలకొండపల్లి ఐకేపీ కార్యాలయం వద్ద ఉద్రిక్తత



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** మండల కేంద్రం లోని ఐకేపీ కార్యాలయం వద్ద గురువారం తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. ఆఫీసులో శిక్షణా కార్యక్ర మం జరుగుతుండగా.. సమ్మెలో ఉన్న గ్రామ దీపికలు ఏపీఎం సురేందర్‌బాబును కలవడానికి వచ్చారు. ఈ క్రమంలో సమ్మెలో ఉంటూ కార్యా లయానికి ఎందుకు వచ్చారు..? అని ఏపీఎం ప్రశ్నించడం, మహిళా సమాఖ్య కార్యదర్శి బయ ట టెంట్ వేసుకుని నిరసన తెలపండి అంటూ హేళన చేయడంతో ఇరువర్గాల మధ్య తీవ్ర వాగ్వివాదం చెలరేగింది. ఆరుపులు, కేకలతో ఆఫీస్ పరిసరాలు దద్దరిల్లడంతో స్థానిక పోలీసులు రంగప్రవేశం చేశారు. ఈ సమస్యను జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్తామని ఏఎస్సై హామీ ఇవ్వడంతో గొడవ సర్దుమణిగింది. తమను అవమానించినందుకు నిరసనగా గ్రామాల్లో గ్రామ సమాఖ్యలకు సహకరించేది లేదని, శుక్రవారం నుంచి నిరాహార దీక్షలు చేపడుతామని గ్రామదీపికల సంఘం ప్రతినిధి రాజపుత్ర పార్వతీబాయి హెచ్చరించారు.

# మార్కెట్ కమిటీ కార్యదర్శిగా దుగ్గిరాల నిర్మల

**ప్రజాపక్షం/ఏన్కూరు:** ఏన్కూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ గ్రేడ్ టూ కార్యదర్శిగా దుగ్గిరాల నిర్మల బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేసినటువంటి బజార్ గత మూడు నెలల క్రితం రిటైర్మెంట్ అయ్యారు. అనంతరం ఇక్కడ పని చేస్తున్నటువంటి సూపర్వైజర్ అనుషకు ఇంచార్జ్ బాధ్యతలు అప్పగించారు. నిర్మల బూర్గంపాడులో కార్యదర్శిగా పని చేస్తూ పదోన్నతిపై గ్రేడ్ 2 గా గురువారం ఇక్కడికి వచ్చారు. ఈసందర్భంగా మార్కెట్ కమిటీ ఛైర్మన్ గుగులోత్ లచ్చిరాం నాయక్ శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం కార్యదర్శి నిర్మల మాట్లాడుతూ మార్కెట్ కమిటీకి వచ్చే రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సేవలు అందిస్తామని ఆమె తెలిపారు. ఈకార్యక్రమంలో సూపర్వైజర్ అనూష, డిఓ సురేష్, సిబ్బంది రవీందర్, ఇండ్ల నరేష్, పాశం నరేష్, మంకెన లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర లేబర్ కార్యాలయం ముందు ధర్నాను జయప్రదం చేయండి

**టియుసిఐ జిల్లా ఉపాధ్యక్షులు ఏదులాపురం గోపాలరావు**



**ప్రజాపక్షం/జూలూరుపాడుః** భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 25న తెలంగాణ ప్రగతిశీల భవన ఇతర నిర్మాణ కార్మిక సంఘం (టియూసిఐ) ఆధ్వర్యంలో రాష్ట్ర లేబర్ కార్యాలయం ముందు జరుగు ధర్నాను జయప్రదం చేయాలని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టియుసిఐ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాధ్యక్షులు ఏదులాపురం గోపాలరావు పిలుపునిచ్చారు. గురువారం మండలం కేంద్రం లో గోడ పత్రికలను ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ 60 సంవత్సరాలు నిండిన భవన నిర్మాణ కార్మికులకు 9 వేల రూపాయల పెన్సన్స్ ఇవ్వాలని, పమాద, ఇతర పథకాల అమలులో ప్రైవేట్ ఏజెన్సీలు రెన్యువల్ చేసే పద్ధతి నిలిపివేయాలని, ప్రైవేట్ సంస్థలతో నిర్వహించే ఆరోగ్య పరీక్షలను రద్దు చేయాలనీ ఈఎస్ఐ ఆసుపత్రి సౌకర్యాన్ని కల్పించాలనీ, పెండింగ్ క్లెయిమ్‌లను వెంటనే పరిష్కరించాలని, రైతాంగం మాదిరి భవన నిర్మాణ కార్మికులకు సహజ మరణానికి 5 లక్షలు ప్రకటించాలని, నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, లేబర్ అడ్డాలలో వేసవి కాలంలో కార్మికులకు షెల్టర్లు, మంచినీటి సౌకర్యం కల్పించాలని తదితర డిమాండ్ లను పరిష్కరించాలని కోరుతూ జరుగుతున్న ఈ ప్రదర్శన, ధర్నా కార్యక్రమం లో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రగతిశీల భవన ఇతర నిర్మాణ కార్మిక సంఘం మండల నాయకులు ఏదులాపురం రాజు, పొరండ్ల కనకమ్మ, రాజమ్మ, నాగరత్నమ్మ, లలిత, భవాని, పట్టా ప్రసాద్, నర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** మండలంలోని వివిధ గ్రామాలలో మాజీ ప్రధాని రాజీవ్‌ంధీ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గురువారం మండల వ్యాప్తంగా వర్ధంతి ని నిర్వహించారు. పైనంపల్లి లో సర్పంచ్ కుక్కల నరేష్ ఆధ్వర్యంలో చిత్ర పటం కు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. దేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. నేలకొండపల్లి మేజర్ పంచాయతీ లో కాంగ్రెస్ సీనియర్ నాయకులు రెడ్డిమల్ల బాబురెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమం చేపట్టారు. పులిహోర ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బచ్చలకూరి నాగరాజు, జెర్రిపోతుల సత్యనారాయణ, కడియాల నరేష్ పాల్గొన్నారు. మండలంలోని వివిధ గ్రామాలలో వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించారు.

# జాతీయస్థాయిలో మెరిసిన మంగాపురం తండా వాసి



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** మండల పరిధి లోని శ్రీరామ మంగాపురం తండాకు చెందిన భూక్యా రాజాబాబు జాతీయ స్థాయిలో అరుదైన గుర్తింపు సాధించారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర విద్యా పరిశోధ న శిక్షణ సంస్థ (ఎస్‌సీఈఆర్‌టీ)లో తెలుగు అధ్యాపకులుగా సేవలందిస్తున్న ఆయన, ప్రస్తు తం ఢిల్లీలోని జాతీయ విద్యా పరిశోధన శిక్షణ సంస్థ (ఎన్‌సీఈఆర్‌టీ) ఆరవ తరగతి తెలుగు పాఠ్యపుస్తక రచయితగా ఎంపికయ్యారు. గతంలో ఉపాధ్యాయులకు కరదీపికల రూపకల్పనతో పాటు, చాగంటి కోటేశ్వరరావు ఆధ్వర్యంలోని విలువల విద్య పుస్తకాలకు కోఆర్డినేటర్‌గా రాజాబాబు పని చేశారు. మారుమూల గ్రామం నుండి దేశ రాజధాని స్థాయిలో ప్రతిభ చాటిన ఆయనను గ్రామస్తులు ప్రత్యేకంగా అభినందించారు.

# తెల్దారుపల్లిని అభివృద్ధి పథంలో నడిపిస్తా..



**- మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి**
**- రూ.4.02కోట్లతో బీటీరోడ్డుకు శంకుస్థాపన**

**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ :** తెల్దారుపల్లిలో ఇప్పటికే రూ.9కోట్ల అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని మరిన్ని నిధులతో అభివృద్ధి పథంలో నడిపిస్తానని రాష్ట్ర రెవిన్యూ, గృహనిర్మాణం, సమాచారశాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గురువారం ఏదులాపురం మున్సిపాలిటీపరిధిలోని 14వ వార్డులో ఖమ్మంకోదాడ రోడ్డు వయా రాముడు చెరువు మార్గంలో రూ.4కోట్ల2లక్షల వ్యయంతో చేపట్టనున్న 3.6కిలోమీటర్ల బీటీరోడ్డు నిర్మాణ పనులకు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్‌తో కలిసి మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ...ఈ రోడ్డు నిర్మాణంతో ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందుబాటులో వస్తాయన్నారు. ఈ ప్రాంత ప్రజలు నాపై చూపించిన అభిమానానికి ఏమాత్రం తక్కువ కానివ్వనన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను వివరించారు. అంతేకాకుండా యువతకు 72వేల ఉద్యోగాలు కల్పించామని, మరికొన్ని ఉద్యోగాలు ఇవ్వబోతున్నటుల వివరించారు. అనంతరం లబ్ధిదారులకు ఇంటి స్థలం అప్పగింతా పట్టా ధృవీకరణ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏదులాపురంమున్సిపాలిటీ చైర్‌పర్సన్ పోకబత్తిని అనిత, వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్, కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్‌రెడ్డి, ఎస్‌ఈ పంచాయతీరాజ్ వెంకట్‌రెడ్డి, ఆర్డీఓ శ్రీనివాస్ పలువురు అధికారులు, కౌన్సిలర్లు తమ్మినేని మంగతాయి, బానోత్ దివ్య, ఇనుప రాంబాబు, మున్సిపాలిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు బానోత్ కిషోర్, కాంగ్రెస్ నాయకులు అంబటి సుబ్బారావు, వెంపటి రవి పాల్గొన్నారు.

# ఉద్యోగులు సమయపాలన పాటించాలి

**- వివిధ శాఖలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్**
**- సమయపాలన పాటించని వారి జీతంలో కోత**



**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** ఐడిఓసి ఉద్యోగులు సమయపాలన పాటించాలని కలెక్టర్ అంకిత్ ఆదేశించారు. గురువారం ఆయన ఐడిఓసిలోని పలుశాఖలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రభుత్వ కార్యాలయాల్లో సమయపాలన, క్రమశిక్షణ, ప్రజలకు అందించే సేవలపై ప్రత్యేక దృష్టి సారించిన కలెక్టర్ విద్యాశాఖ, ఎస్సీ సంక్షేమశాఖ, పౌరసరఫరాల శాఖ, కార్మిక శాఖ, ఉపాదికల్పన శాఖ, వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయాలను పరిశీలించారు. ఈ సందర్భంగా సిబ్బంది హాజరు, విధి నిర్వహణ, ప్రజలకు అందుతున్న సేవలపై ఆరా తీశారు. తనిఖీల సందర్భంగా కలెక్టర్ ప్రతీ కార్యాలయంలోని సీట్లవద్దకు వెళ్లి అక్కడ విధులు నిర్వహిస్తున్న ఉద్యోగుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఖాళీగా ఉన్న సీట్లను పరిశీలించి సంబంధిత ఉద్యోగులు ఇప్పటి వరకు ఎందుకు హాజరు కాలేదని అధికారులను ప్రశ్నించారు. సరైన కారణాలు తెలపకుండా ఆలస్యంగా వస్తున్న సిబ్బందిపై అసతృప్తి వ్యక్తం చేసిన కలెక్టర్ ఇటువంటి వారిపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని, ఈ రోజు జీతంలో కోత విధించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఉ.10.30 గం. వరకు తప్పని సరిగా కార్యాలయానికి రావాలని స్పష్టం చేశారు. ఈ తనిఖీల్లో కలెక్టర్ వెంట ఏఓ అనంతరామకృష్ణ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఆర్టిసి కార్మికులకు సంపూర్ణ ఉద్యోగ భద్రత కల్పించాలి




**-ఎస్‌డబ్ల్యూఎఫ్ ఉప ప్రధాన కార్యదర్శి లింగమూర్తి**

**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** తెలంగాణ ఆర్టిసి కార్మికులను ప్రభుత్వంలో విలీనం చేసి సంపూర్ణ ఉద్యోగ భద్రత కల్పించాలని తెలంగాణ ఆర్టిసి స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (సిఐటియు అనుబంధం) రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి గడ్డం లింగమూర్తి తెలిపారు. ఆర్టిసిని ప్రభుత్వంలో విలీనం చేస్తూ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం జూన్ రెండున అపాయింటెడ్ డేట్‌ను ప్రకటించాలన్నారు. గురువారం ఖమ్మం బస్ డిపో వద్ద ఎస్‌డబ్ల్యూఎఫ్ ఖమ్మం డిపో కార్యదర్శి గుగ్గిళ్ల రోశయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎస్‌డబ్ల్యూఎఫ్ రూపొందించిన ఆర్టిసి కార్మికులను ప్రభుత్వంలో విలీనం, తీసుకోవాల్సిన జాగ్రత్తలు అనే పుస్తకాన్ని ముఖ్య అతిథిగా హాజరైన గడ్డం లింగమూర్తి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా లింగమూర్తి మాట్లాడుతూ ఆర్టిసి కార్మికులను ప్రభుత్వంలో విలీనం చేసే సందర్భంగా ఎదురయ్యే సమస్యలు, వచ్చే నష్టాలు, ఇబ్బందుల గురించి పుస్తకం రూపొందించినట్లు తెలిపారు. అన్ని రిజిస్టర్ కార్మిక సంఘాల ప్రతినిధులను విలీన ప్రక్రియలో భాగస్వామ్యం చేయాలన్నారు. స్పెర్, సస్పెన్షన్స్, రిమూవల్, ఇంక్రిమెంట్లు, కోతలు లేని సంపూర్ణ ఉద్యోగ భద్రత ఆర్టిసి కార్మికులకు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌డబ్ల్యూఎఫ్ ఖమ్మం రీజియన్ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు గుండు మాధవరావు, పిట్టల సుధాకర్, కోశాధికారి పగిళ్లపల్లి నర్సింహారావు, డిపో కమిటీ కార్యదర్శి గడ్డం వెంకటయ్య, నాయకులు వీరాచారి, శ్రీనివాస్, బాలాజీ, ఉషారాణి, బాబు, శేషగిరి, యాకూబ్, చారి, మల్లికార్జున్, లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# పంటల ఆధారంగా స్టోరేజీ కేంద్రాలు నిర్మాణం చేయాలి

**- తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు**




**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ఖరీఫ్ సీజన్ ప్రారంభ సమయం వస్తున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం పంటల సాగు ప్రణాళిక ప్రకటించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు తెలిపారు. గురువారం ఖమ్మం నగరంలోని సుందరయ్య భవన్‌లో బండి రమేష్ అధ్యక్షతన జరిగిన రైతు సంఘం జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ఐదేండ్లుగా తెలంగాణ రాష్ట్రంలో పంటల సాగు ప్రణాళిక లేకుండాపోయిందన్నారు. రైతులు తమకు తోచిన పద్ధతిలో విత్తన సమయంలో ఉన్న డిమాండ్ ఆధారంగా పంటలు సాగు చేస్తున్నారన్నారు. రబీ సీజన్‌లో మొక్కజొన్న, ధాన్యం కొనుగోలులో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. రైస్ మిల్లులు, లారీ కాంట్రాక్టులు, గోదాములు సిబ్బంది దయపై ఆధారపడి రైతుల నుంచి మొక్కజొన్న, ధాన్యం కొనుగోలు జరుగుతుందన్నారు. మద్ధతు ధర పెంపు, చట్టబద్ధమైన మద్దతు ధర కోరుతూ జిల్లాలో నిరసన కార్యక్రమాల్లో రైతులు భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ సమావేశంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వాసిరెడ్డి ప్రసాద్, ఎస్‌కె మీరా, దుగ్గి కృష్ణ, నాగభూషణం, సమత, మోహన్‌రావు, రామలింగేశ్వరరావు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి




**ప్రజాపక్షం/వైరా:** భారతరత్న మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్‌గాంధి వర్ధంతి సందర్భంగా గురువారం ఎమ్మెల్యే రాందాస్ నాయక్ వైరాలో కాంగ్రేస్ పార్టీ కార్యాలయం నందు రాజీవ్‌గాంది చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం రింంగు రోడ్డు వద్ద రాజీవ్‌గాంది విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ మాట్లాడుతూ దేశ భద్రత ప్రజాస్వామ్య విలువ కోసం తన ప్రాణాన్ని సైతం పనంగా పెట్టిన మహానాయుడు మాజీ ప్రధాని రాజీవ్‌గాంది అన్నారు. దేశ అభివృద్ధికి చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, పిసిసి ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు, మాజీ మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్, మార్కెట్ చైర్మన్ గంగారావు, మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్, కాంగ్రేస్ పారీ టమండల పట్టణ అధ్యక్షులు శీలం వెంకటనర్సిరెడ్డి, ఏదునూరు సీతారాములు, జిల్లా కాంగ్రేస్ మెడికల్ అండ్ హెల్త్ అధ్యక్షులు డాక్టర్ కాపా మురళీకృష్ణ, మచ్చా బుజ్జి, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు శీలం చంద్రశేఖర్‌రెడ్డి, పూసలపాడు సొసైటీ అధ్యక్షుడు గాలి శ్రీనివాసరావు, కౌన్సిలర్ మోర్ శ్రీకాంత్, పమ్మి అశోక్, మిట్టపల్లి నాగి, ఫణితి శ్రీనివాసరావు, దార్న రాజశేఖర్, పొదిల హరినాథ్, అన్వర్, కొల్లి రమేష్, సూర్యదేవర శ్రీధర్, మిట్టపల్లి శ్రీనివాసరావు, వీరంశెట్టి సీతారాములు, జాలాది రామకృష్ణ, గరిడేపల్లి కిషోర్, మల్లు రామకృష్ణ, ఆది ఆనందరావు, నడిపి, రేచర్ల రాముడు, ఉదారపు పూర్ణ, దురిశెట్టి నరసరావు తదితరులు పాల్గొన్నారు.

# నిషేధిత భూముల సర్వేకు ఆదేశాలు

**ప్రజాపక్షం/పాల్వంచ :** పాల్వంచ పట్టణంలోని నిషేధిత జాబితాలో ఉన్నటువంటి సర్వే నెంబర్లలో ఎంజాయ్‌మెంట్ సర్వే చేయాలంటూ ప్రభుత్వం నుండి ఆదేశాలు వచ్చాయి. దీనితో జిల్లా అధికారులు సర్వే నెంబర్లు 444, 727, 999, 817లో 15 రోజుల్లో సర్వే చేయటానికి 20 మంది సర్వేయర్‌లతో నాలుగు బృందాలను ఏర్పాటు చేశారు. పాల్వంచ తహశీల్దార్ కార్యాలయ సర్వేయర్ బి. వెంకన్న, ఏ. శివక్రిష్ణ సర్వేయర్ గుండాల తహశీల్దార్ కార్యాలయం, రాజేశ్వరి, ఐకేపి సర్వేయర్ కొత్తగూడెం తహశీల్దార్ కార్యాలయం, ఏ. సత్యనారాయణ చైన్‌మెన్ ఎస్‌డిసి, ఎస్‌ఆర్‌ఎల్‌ఐపి, ఎల్‌ఏ యూనిట్, బి. భద్రం సుజాతనగర్ తహశీల్దార్ కార్యాలయం, రెండవ టీంలో ఎం. అశోక్ కుమార్, కొత్తగూడెం తహశీల్దార్ కార్యాలయ సర్వేయర్, ఎం. వినోద్ కుమార్ డిప్యూటి సర్వేయర్ సుజాతనగర్ తహశీల్దార్ కార్యాలయం, టి. సునిత ఐకేపి సర్వేయర్ బూర్గంపాడు తహశీల్దార్ కార్యాలయం, ఎస్‌డిసి ఎస్‌ఆర్‌ఎల్‌ఐపి, ఎల్‌ఏ యూనిట్, సిహెచ్. గౌతం, చైన్‌మెన్, బి. బాలాజీ జిపిఓ చుంచుపల్లి తహశీల్దార్ కార్యాలయం, అన్నపురెడ్డిపల్లి తహశీల్దార్ కార్యాలయ సర్వేయర్ ఈ. వినయ్ కుమార్, ఆళ్ళపల్లి తహశీల్దార్ కార్యాలయ డిప్యూటి సర్వేయర్ వి. శిరీష, ఐకేపి సర్వేయర్ అన్నపురెడ్డిపల్లి తహశీల్దార్ కార్యాలయం బి. రాంచందర్, ఏ. కళ్యాణ్ చైన్‌మెన్ ఎస్‌డిసి ఎల్‌ఏయూనిట్ కాంతనపల్లి, పి. వెంకటేశ్వర్లు జిపిఓ లక్ష్మీదేవిపల్లి తహశీల్దార్ కార్యాలయం, జి. కార్తీక్ కుమార్ ధమార్ సర్వేయర్, బి. మురళీక్రిష్ణ చుంచుపల్లి సర్వేయర్, కే. సుధారాణి, లక్ష్మిదేవిపల్లి ఐకేపి సర్వేయర్, పి. నాగేష్ చైన్‌మెన్ ఎస్‌డిసి ఎల్‌ఏ యూనిట్ కాంతనపల్లి యూనిట్ 2, లక్ష్మిదేవిపల్లి మండలం గట్టుమల్ల జిపిఓ కే. బేబి రత్నమ్మ లతో కూడిన 20 మందితో నాలుగు టీమ్‌లు ఏర్పాటు చేశారు.

# కార్టూన్ పోటీల్లో పాల్వంచ వాసి ప్రతిభ

**- మొదటి బహుమతి కైవసం**



**ప్రజాపక్షం/పాల్వంచ :** తెలుగు హాస్య పత్రిక హాస్యానందం నిర్వహించిన రాష్ట్ర స్థాయి కార్టూన్ పోటీలలో పాల్వంచకు చెందిన ప్రముఖ కార్టూనిస్ట్ షేక్ సుభానీ ఉత్తమమైన ప్రతిభ కనభరిచి మొదటి బహుమతి కైవసం చేసుకొన్నారు. బుధవారం హైదరాబాద్ రవీంద్రభారతిలో నిర్వహించిన ఆరాధన కార్యక్రమంలో బిఆర్ఎస్ మాజీ ప్రభుత్వ సలహాదారు రమణాచారి, దర్శకులు ఆదిత్యల చేతుల మీదుగా నగదు, ప్రశంసాపత్రాన్ని అందజేశారు. తొలి కార్టూనిస్టు తలిశెట్టి రామారావు జన్మదిన సంధర్భంగా నిర్వహించిన పోటీలకు రెండు తెలుగు రాష్ట్రల నుండి అధిక సంఖ్యలో కార్టూనిస్టులు పాల్గొన్నారు. మొత్తం 850 కార్టూణ్‌లలో 45 ఎంపిక చేశారు. సెల్‌ఫోన్ చార్జింగ్‌కు ప్రయాణీకులు పడే ఇబ్బందులను క్యాప్షన్‌లెస్ ద్వారా సుభానీ గీసిన కార్టూన్‌ను వేదికపై పలువురు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఎడిటర్ హాస్యానందం, రాము, నటులు జెన్నా, దైవజ్ఞశర్మ, కార్టూన్ వాచ్ ఎడిటర్ త్రయాంబక శర్మ తదితరులు పాల్గొన్నారు.

# బెల్ట్ షాపులను మూసివేయాలి



**ప్రజాపక్షం/ఏన్కూరు:** మండలంలోని వివిధ గ్రామాల్లో కాపు సారా బెల్ట్ తక్షణమే బంద్ చేయాలని ఏఐటీయూసీ జిల్లా నాయకులు మంకెన కృష్ణ గురువారం మండల అభివృద్ధి అధికారి పల్లి భాగ్యశ్రీకి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వివిధ గ్రామాలలో విచ్చలవిడిగా కాపు సారా బెల్ట్ షాప్‌లను నడిపిస్తున్నారు. షాపుల వలన కార్మికులు, యువకులు అన్ని రంగాల్లో పని చేసే కార్మికులు విపరీతంగా మద్యానికి బానిస అవుతున్నారు. దీని వల్ల అనారోగ్యానికి గురవుతున్నారని, ఆర్థికంగా ఎంతో ఇబ్బంది పడుతున్నారని ఆయన అన్నారు. ముఖ్యంగా చిన్న వయసులోనే యువతులు, వితంతువులుగా, ఒంటరి మహిళలుగా మిగిలిపోతున్నారని అన్నారు. మండల కేంద్రంలో రోడ్డుకి ఇరువైపులా బెల్టు షాపులు వలన రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. సుమారు సంవత్సరం క్రితం ఏన్కూరు గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు చనిపోవడం జరిగిందన్నారు. కావున తక్షణమే స్పందించి సంబంధిత అధికారులతో చర్చించి బెల్ట్ షాపులను తొలగించాలని ఆయన కోరారు.